01ATP18F_01ATP18F.qxd 18-01-2026 PM 11:28 Page 1






అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 19 జనవరి 2026 | పేజీలు : 04


# వేమారెడ్డి వారసత్వాన్ని గర్వంగా చాటుకుందాం



వేమారెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కర్ణాటక మంత్రి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి



మంత్రిని సన్మానిస్తున్న సంఘం నేతలు

- గోరంట్లలో జరిగే వేమారెడ్డి విగ్రహావిష్కరణ వేడుకల్లో...కర్ణాటక మంత్రి రామలింగారెడ్డి
- రెడ్డి సంఘం ఆధ్వర్యంలో కర్ణాటక రెడ్డి ప్రముఖులకు సన్మానం

**గోరంట్ల, జనవరి 18 ప్రభాతవార్త**

యోగివేమన జయంతిని పురస్కరించుకొని గోరంట్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న యోగివేమన విగ్రహావిష్కరణ వేడుకలకు కర్ణాటక రాష్ట్ర రవాణా మరియు దేవాదాయ శాఖ మంత్రి రామలింగారెడ్డి మొదటిరోజు కార్యక్రమాలకు ఆదివారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్ణాటక మంత్రితో పాటు కర్ణాటక రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు వెంకటశివారెడ్డి, జనరల్ సెక్రెటరీ శేఖర్‌రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ గిరీష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, హరీష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ విగ్రహం వద్దకు వారు చేరుకోగానే మండల రెడ్డి సంఘం నాయకులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో నూతన యోగివేమన విగ్రహానికి మంత్రి రామలింగారెడ్డి పూలు జల్లి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కర్ణాటక ప్రముఖులకు సంఘం నాయకులు రాగి మేకలపల్లి గంగాధర్‌రెడ్డి, అశ్వర్థరెడ్డి, పద్మనాభరెడ్డి, మంజునాథ్‌రెడ్డి, గంపల రమణారెడ్డి, చింతా రామచంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, సమర, నాగభూషణ్‌రెడ్డి, రంగారెడ్డి, ధనుంజయరెడ్డి తది తరులు ముఖ్య అతిథులకు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. అనం తరం మంత్రి రామలింగారెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకతీ తంగా రెడ్డి సమాజం ఏకమైతే అన్ని రంగాల్లో మనం అభివృద్ధి చెందు తామని కర్ణాటక రాష్ట్రంలో అక్కడి రెడ్డి సంఘం విద్యకు ప్రాధాన్యత నిస్తోందని, గత వంద సంవత్సరాలుగా ఎలాంటి ఎన్నికలు లేకుండా రాష్ట్ర కమిటీ ఏర్పడుతోందని ఇదే ఐక్యతకు నిదర్శనమని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో మండల రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఎస్.టి.ఆర్. యుగపురుషుడు

- పేద వర్గాల అభ్యున్నతి సీఎం చంద్రబాబు కృషి - ప్రజా సంక్షేమమే కూటమి ధ్యేయం
- ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె

**కొత్తచెరువు జనవరి 18 ప్రభాతవార్త**

బడుగు బలహీనవర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు కొత్తచెరువు మండల కేంద్రం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద స్వర్గీయ ఎన్.టి.రామారావు 30 వ వర్ధంతి పురస్కరించుకొని ఎంపీ బి కే పార్థసారథి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు తెలుగుదేశం పార్టీ నాయకులు తో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళని భావించిన వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు సినీ రంగంలో రాముడిగా కృష్ణుడిగా తదితర పాత్రలలో అద్భుతమైన నటన చేశారన్నారు రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించి తొమ్మిది నెలల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు ఎన్టీఆర్ స్ఫూర్తితో సీఎం చంద్రబాబు నాయుడు పేద ప్రజల అభ్యున్నతికి ఆహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమం అభివృద్ధి సమాన స్థాయిలో అమలు చేస్తున్నారు పల్లె మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు మరణించి 30 సంవత్సరాలు దాటినప్పటికీ తెలుగు వారి గుండెల్లో ఆయన పేరు చిరస్థాయిగా ఉండడానికి తిరిగి వారికి నందమూరి తారక రామారావు చేసిన అభివృద్ధి కారణమని ఆయన పేర్కొన్నారు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించక మునుపు రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగేదని టిడిపి పార్టీ స్థాపించిన తర్వాత రాక్షస పాలన అంతం అందించి రాష్ట్రానికి విముక్తి కలిగించారన్నారు ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా పేద ప్రజలకు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం, పేదలకు పక్కా ఇల్లు నిర్మాణం తదితర కార్యక్రమాలను ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు కరువుకు నిలయమైన రాయలసీమకు కృష్ణా జలాలను అందించడానికి తండ్రిని సృజన స్రవంతి పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు దేశంలోనే సంక్షేమ పథకాలకు రూప శిల్పి ఎన్టీఆర్ ఏ అనే కొనియాడారు తనకు రాజకీయ అవకాశం కల్పించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ పేర్కొన్నారు టిడిపి పార్టీ స్థాపించక మునుపు జడ్పీ కార్యాలయంలో ఒక బీసీ ఫోటో సైతం లేఖ పోలేదని టిడిపి స్థాపించిన తర్వాత బీసీలకు జడ్పీ చైర్మన్ దక్కి జడ్పీ కార్యాలయంలో బీసీ నేతల ఫోటోలు కనిపిస్తున్నాయన్నారు ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టింది కొత్తచెరువు ప్రజలు అన్నారు మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హయాంలో నాదెండ్ల భాస్కరరావు కుట్రతో నందమూరి తారక రామారావు ప్రభుత్వాన్ని భర్త రఫ్ చేసిన సమయంలో తిరిగి ఎన్టీఆర్ ను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోవడానికి కొత్తచెరువులో ప్రారంభమైన ఉద్యమమే ప్రధాన కారణమన్నారు ఈ కార్యక్రమంలో సల్లక్క గారి శ్రీనివాసులు కన్వీనర్లు రామకృష్ణ, వలిపి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ , శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు మెంబర్ లక్ష్మీనారాయణ, రిటైర్డ్ టీచర్ నాగేంద్ర ప్రసాద్ , హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి సామర్లకోట ఆదినారాయణ, సింగిల్ విండో ప్రెసిడెంట్ హరి ప్రసాద్ కాంట్రాక్టు లక్ష్మీనారాయణ, స్టోర్ డీలర్లు, మహిళా లీడర్లు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు యోగి వేమన జయంతి

- ప్రభుత్వపరంగా నిర్వహిస్తున్న వేమన జయంతి వేడుకలు
- అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్
- టూరిజం హబ్ గా ప్రభుత్వం మార్చేనా?
- ఇంకా అభివృద్ధి కార్యక్రమాలకు ఎన్నో...





**అనంతపురం, జనవరి 18, (ప్రభాతవార్త బ్యూరో)**

ప్రముఖ సంఘ సంస్కర్త, విశ్వ కవి యోగివేమన జయంతి వేడుకలను ఈ నెల 19 వ తేదీన ప్రభుత్వపరంగా నిర్వహిస్తోంది. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం గాండ్ల పెంట మండలం కటారిపల్లెలో వేమన సమాధి ఉంది. కటారి పల్లెలో ఉన్న వేమన జీవ సమాధిని సందర్శించేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి కాకుండా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు, అభిమానులు వస్తుంటారు. ఇటీవల శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పరంగా అట్టహాసంగా నిర్వహించిన నేపథ్యంలో విశ్వ కవి యోగివేమన జయంతి వేడుకలను కూడా ప్రభుత్వపరంగా నిర్వహిస్తున్న విశేషం. కదిరి ప్రాంతంలో ఉన్న ప్రముఖ పర్యాటక కేంద్రం తిమ్మమ్మ మర్రిమాను, ప్రముఖ పుణ్యక్షేత్రం కదిరి లక్ష్మీనరసింహస్వామి, విశ్వకవి, సంఘసంస్కర్త అయిన యోగివేమన సమాధి ఉన్న ప్రాంతాలను ఒక టూరిజం సర్క్యూట్ లోకి చేర్చడంతో పాటు యోగివేమన జీవ సమాధి ఉన్న కటారి పల్లె ను అన్ని విధాల రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పలువురు పర్యాటకులు కోరుకుంటున్నారు. గతంలో టూరిజం శాఖ తరపున పెద్ద భవనాలు, రూములు నిర్మించినప్పటికీ సరైన నిర్వహణ లేకపోవడం, ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉండడం తదితర కారణాలవల్ల అభివృద్ధికి నోచుకోలేదు. ఇటీవల కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకొని విశ్వ కవి యోగివేమన జయంతి నీ ప్రభుత్వపరంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేయడంతో సీఎం స్పందించి ప్రభుత్వపరంగా యోగి వేమన జయంతి వేడుకలు నిర్వహించేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అందులో భాగంగా యోగి వేమన సమాధి ఉన్న భవనాలకు రంగులు వేయించడంతోపాటు పర్యాటకుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన రూములో ఏసీలు బిగించడం, తదితర మౌలిక సదుపాయాలను కల్పించారు. వేమన సమాధి ఉన్న ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఎమ్మెల్యే చొరవ తీసుకొని చేయించారు.. ఈ నెల 19 తేదీన సోమవారం జరగబోయే యోగివేమన జయంతి వేడుకల్లో జిల్లా అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొంటున్నారు.. ఇదిలా ఉండగా విశ్వ కవి, సంఘసంస్కర్త యోగి వేమనకు ఎంతో చరిత్ర ఉంది. వేమన రాసిన పద్యాలు విద్యార్థుల పాఠ పుస్తకాల్లో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్నాయి. వేమన పద్యాలకు ప్రజల్లో ఎంతో గుర్తింపు ఉంది. మూఢనమ్మకాలు తొలగించేందుకు, ప్రజల్లో చైతన్యాన్ని నింపేందుకు, సమాజాభివృద్ధి కోసం విశ్వ కవి యోగి వేమన ఎంతో కృషి చేశారు.. ఈ నేపథ్యంలో యోగివేమన జీవ సమాధి ఉన్న కటారి పల్లెలో పర్యాటకు ఆకట్టుకునే విధంగా ఇంకా ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉంది. ఎందుకో పాలకులు తగిన దృష్టి పెట్టడం లేదు అని అభిప్రాయం పర్యాటకంలో ఉంది. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో టూరిజం శాఖలో ఉన్నత స్థాయి అధికారిగా ఆంజనేయ రెడ్డి ఉన్నప్పుడు ఎంఎల్ఏగా డాక్టర్ సిద్ధారెడ్డి ఉన్నప్పుడు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం మూడు కోట్ల రూపాయలు వేమన సమాధి వద్ద మూడు కోట్ల రూపాయలను విడుదల చేసింది.. అందులో దాదాపు కోటి 20 లక్షల రూపాయలు ఖర్చు చేసి వేమన సమాధి ఉన్న ప్రాంతంలో పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున భవనం నిర్మించడం, పర్యాటకుల కోసం ప్రత్యేకంగా రూములు నిర్మించడం లాంటి చర్యలు చేపట్టారు. ఇంకా ప్రణాళికలో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోవడం వల్ల అప్పట్లో దాదాపు కోటి 80 లక్షల రూపాయలు వెనక్కి వెళ్లాయని తెలియ వచ్చింది.. ఆ తర్వాత అభివృద్ధి చేయాలని ప్రజా ప్రతినిధులు, పాలకులు ప్రయత్నాలు చేశారు.. అయితే అనుకున్నంత అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదు. ఈ నేపథ్యంలో యోగివేమన జయంతి వేడుకలను ఆదివారం నిర్వహిస్తున్న నేపథ్యంలో సమాజం కోసం ఎంతో కృషి చేసిన విశ్వ కవి యోగి వేమన ను భావితరాల వారు కూడా మరిచిపోకుండా ఉండేందుకు జీవ సమాధి అయిన కటారిపల్లి ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని పర్యాటకులు, అభిమానులు కోరుకుంటున్నారు..

### కటారుపల్లి వేమన సమాధి వద్ద చేపట్టాల్సిన అభివృద్ధి పనులు

విశ్వ కవి యోగి వేమన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో, కటారుపల్లిని ఒక అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక మరియు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఈ క్రింది అభివృద్ధి పనులు చేపట్టాలని స్థానికులు, వేమన అభిమానులు కోరుతున్నారు: వేమన మ్యూజియం లైబ్రరీ: వేమన పద్యాల తాళపత్ర గ్రంథాలు, ఆయన జీవిత విశేషాలు, సి.పి. బ్రౌన్ వంటి వారు సేకరించిన ప్రతులను ప్రదర్శించేలా ఒక అత్యాధునిక మ్యూజియం ఏర్పాటు చేయాలి.

### ధ్యాన మందిర నిర్మాణం

యోగ సాధనలో వేమన చేసిన కృషిని స్మరిస్తూ, భక్తులు ప్రశాంతంగా ధ్యానం చేసుకునేందుకు ఒక విశాలమైన ఖివేమన ధ్యాన మందిరంఖి నిర్మించాలి. వసతి సౌకర్యాలు: ఇతర రాష్ట్రాల (కర్ణాటక, తమిళనాడు) నుంచి వచ్చే భక్తుల కోసం మెరుగైన వసతి గృహాలు (యాత్ర నివాస్) నిర్మాణం చేపట్టాలి. .. రోడ్డు మార్గాల విస్తరణ: కదిరి నుంచి కటారుపల్లికి వెళ్లే రహదారిని విస్తరించి, రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలి. .. పర్యాటక సర్క్యూట్: సమీపంలోని తిమ్మమ్మ మర్రిమాను, కదిరి నరసింహస్వామి ఆలయం మరియు కటారుపల్లిని కలిపి ఒక ప్రత్యేక ఖిటూరిజం సర్క్యూట్ఖిగా అభివృద్ధి చేయాలి. .. డిజిటల్ ప్రచారం: సమాధి ప్రాంగణంలోని పద్యాలన్నింటినీ డిజిటలైజ్ చేసి, క్యూఆర్ కోడ్ (శీళి ద్న్మ) ద్వారా వాటి అర్థం, తాత్పర్యం భక్తులకు తెలిసేలా చేయాలి. ముగింపు "వేమన పద్యం రాని తెలుగువాడు ఉండడు" అన్నది ఎంత నిజమో.. వేమన చూపిన మార్గంలో నడవడం మనకు అంతటి గౌరవం. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఈ వేడుకలు కేవలం ఉత్సవాలుగా మిగిలిపోకుండా, కటారుపల్లి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఆశిద్దాం.

# టిడిపి ఆవిర్భావంతోనే తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ప్రజాస్వామ్యం : మంత్రి సవిత



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మంత్రి సవిత.

**పెనుకొండ జనవరి 18 (ప్రభాతవార్త)**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ప్రజాస్వామ్యం వచ్చిందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. ఆదివారం దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతినీ మంత్రి సవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మడకశిర సర్కిల్ లోనీ ఎన్టీఆర్ విగ్రహం కు మంత్రి సవిత పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం ప్రపంచం నలు దశల వ్యాపింపజేసిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని, ఆయన పార్టీ స్థాపించిన 9 నెలలలోనే అధికారం చేపట్టి దేశ రాజకీయాలలో కొత్త వరవడిని సృష్టించారని తెలిపారు. ఆ మహానీయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు దేశంలోనే ఆదర్శం అయ్యాయని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు ఆయన అండ దండా అని ఎంతోమంది సామాన్యులకు రాజకీయ జీవితం అందించిన మహనీయుడు అని తెలిపారు. ఆయన మరణించిన ఆయన ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని, ఇప్పుడు పార్టీ బాధ్యతలను ఎన్టీఆర్ మనవడిగా చంద్రబాబు నాయుడు కుమారునిగా యువగలం నాయకుడు మంత్రి లోకేష్ నాయుడు పార్టీ బాధ్యతలు తన భుజస్కందాలపై వేసుకొని పార్టీని బలోపేతం చేశారని తెలిపారు. ఎంతోమంది యువతకు రాజకీయాలలో ఆయన ఆదర్శం అయ్యాడని తెలిపారు. ఎన్టీఆర్ కూడు, గూడు, గుడ్డా నినాదంతో ప్రజలకు వెళ్లి ప్రజల ఆశీస్సులు పొందారని ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తూ పాలనలో జవాబుదారితనాన్ని తీసుకున్నారని తెలిపారు. ఆ మహనీయుడు తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు నేటి దేశంలో ఎంతో మందికి ఆదర్శం అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, యాదవ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కేశవయ్య, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డి.వి ఆంజనేయులు, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, పెనుకొండ పట్టణ టిడిపి కన్వీనర్ శ్రీరాములు, కన్వీనర్లు వెంకటేశులు, ఈశ్వర్ ప్రసాద్, మాజీ జెడ్పిటిసి చిన్నప్పయ్య, టిడిపి నాయకులు బాబుల్ రెడ్డి, త్రివేంద్ర, కురుబవాండ్ల పల్లి మాజీ సర్పంచ్ సోమశేఖర్, మాజీ సాగునీటి సంఘ అధ్యక్షులు రామాంజనేయులు, చిన్న పోతన్న, సింగల్ విండో చైర్ పర్సన్లు పోతిరెడ్డి, వీరాంజనేయులు, అమ్మవారి వాసుదేవరెడ్డి, కొండారెడ్డి, గుట్టూరు మల్లికార్జున, పట్టణ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, చంద్రకాంతమ్మ, లక్ష్మీదేవి, రామలింగ, బి కే చంద్రశేఖర్, బండలనూరు, కురుబ నంజుండ, చెన్నాయుడు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల సృష్టికర్త... ఎన్టీఆర్....

- ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తాం...
- ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే కందికుంట..



ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

**కదిరి జనవరి 18 (ప్రభాతవార్త)...**

సంక్షేమ పథకాల సృష్టికర్త స్వర్గీయ నందమూరి తారక రామారావుని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు పట్టణంలో ఆ పార్టీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మునిసిపల్ కార్యాలయం ఎదుట ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, టిడిపి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ రాజకీయాలలో ఒక సంచలంగా మొదలైనటువంటి ప్రస్థానం ఎవరిదైనా ఉందంటే రాజకీయాలలో ఆల్ టైం రికార్డ్ స్వర్గీయ ఎన్టీఆర్ దే అన్నారు పార్టీ స్థాపించిన 90 రోజుల్లో అధికారంలోకి రావడం చారిత్రాత్మకమైన విషయం అన్నారు. పటేల్, పట్వారి వ్యవస్థలకు చరమా గీతం పాడి మండలాల వ్యవస్థను తీసుకొచ్చిన మహోన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. సంక్షేమ పథకాలు నిరుపేదలకు కిలో రెండు రూపాయల బియ్యం, నిరుపేదలకు పక్కా గృహాలు, అనేవి జీవితంలో గుర్తుండిపోయే పథకలు అన్నారు. రాయలసీమకు హంద్రీనీవా సుజల స్రవంతి స్వర్గీయ నందమూరి తారక రామారావు రూపకల్పన చేస్తే దాన్ని పూర్తి చేసి కరువు ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకొచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కిందన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పేద ప్రజల అభివృద్ధికి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. రాజకీయ పార్టీలు సేవా కార్యక్రమాలు చేయడం అనేది టిడిపి పార్టీ ఆవిర్భావం తర్వాతనేనని ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా వాళ్ళు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అన్నారు ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ ద్వారా పేదలకు రక్తాన్ని ఇచ్చే కార్యక్రమాలు చేపట్టామన్నారు బసవ రామ తారక క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా పేదలకు విశిష్ట సేవలు అందించిందన్నారు. పార్టీ స్థాపించి 40 సంవత్సరాలు గడుస్తున్న మూలాలు మర్చిపోకుండా ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు స్వచ్ఛ ఆంధ్ర కమిషన్ రాష్ట్ర డైరెక్టర్ పర్వీన్ భాను, టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, టిడిపి నాయకులు రాజశేఖర్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఒత్తిడి నిండిన జీవితానికి హాస్యం దివ్య ఔషధం

- తరిమెల అమర్నాథ్‌రెడ్డి ఎందరికో ఆదర్శప్రాయం
- పద్మవిభూషణ్ డాక్టర్ కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి వెల్లడి
- "కాసేపు నవ్వుకుందాం" పుస్తకావిష్కరణలో పలువురు ప్రముఖులు



సమావేశంలో మాట్లాడుతున్న శాంతా బయోటెక్ అధినేత, పద్మ విభూషణ్ డాక్టర్ వరప్రసాద్‌రెడ్డి



కాసేపు నవ్వుకుందాం పుస్తకం ఆవిష్కరిస్తున్న దృశ్యం

**అనంతపురం, జనవరి 18 ప్రభాతవార్త బ్యూరో**

ఒత్తిడితో నిండిన జీవితాన్ని ఆరోగ్యంగా మార్చుకోవడానికి నవ్వడమే దివ్య ఔషధమని, అది తెలియని చాలా మంది కృత్రిమ మందుల వెంట పడుతుండడం ఆశ్చర్యం కలిగిస్తోందని ప్రముఖ ఔషధ కంపెనీ శాంతా బయోటెక్ అధినేత, పద్మవిభూషణ్ డాక్టర్ కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రతి మనిషి హాయిగా నవ్వుకుని ఆరోగ్యాన్ని పెంచుకోవాలని దానిని పోగొట్టుకొని అనారోగ్యం పాలుకావద్దని ఆయన ప్రజలకు సూచించారు. అనంతపురంలోని ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో ఆదివారం జరిగిన మానవతా రక్తదాతల బృందం కన్వీనర్ తరిమెల అమర్నాథ్‌రెడ్డి రచించిన "కాసేపు నవ్వుకుందాం" పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆర్ఎఫ్ ఎకాలజి సెంటర్ డైరెక్టర్ వై.వి.మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యుపిపిహెచ్‌సి మాజీ సభ్యులు డాక్టర్ వై.వెంకటరామిరెడ్డి, మానవతా కో కన్వీనర్ సలీంమాలిక్, కవి ఏలూరు ఎంగన్న, విరసం కవయిత్రి శశికళ, విశ్రాంత అధ్యాపకులు అయూబ్‌ఖాన్, తెలుగు వెలుగు సంస్థ వ్యవస్థాపకులు పి.వి రెడ్డి, సీనియర్ జర్నలిస్టు గుంటి మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. సభలో పద్మవిభూషణ్ డాక్టర్ కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ "కాసేపు నవ్వుకుందాం" పుస్తకాన్ని రచించిన తరిమెల అమర్నాథ్‌రెడ్డి విలక్షణ వ్యక్తిత్వం ఎందరికో ఆదర్శమన్నారు. తరిమెల అమర్నాథ్‌రెడ్డి రచనలకు జిల్లాలోనే కాకుండా చాలా ప్రాంతాల్లో అభిమానులు వున్నారని కొనియడారు. తరిమెల అమర్నాథ్‌రెడ్డి ఈ మధ్యకాలంలోనే తనకు స్నేహితుడు అయ్యాడని ఆయనతో మాట్లాడుతుంటే కాలం ఇట్లే గడిచిపోతుందని ఆయన పుస్తకాలను అందరూ చదవాలన్నారు. అనంత వాసులతో కలిగివున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ మరొకసారి ప్రత్యేకంగా జిల్లాలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటానని వరప్రసాద్‌రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా నిత్య జీవితంలో వుండాల్సిన హాస్యం ప్రాధాన్యతను వివరిస్తూ సందర్భోచిత జోకులతో ఆయన కడుపుబ్బా నవ్వించారు. ఆరోగ్యం కోసం నవ్వడానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సభలో ఆర్ఎఫ్ ఎకాలజి డైరెక్టర్ మల్లారెడ్డి, యుపిపిహెచ్‌సి మాజీ సభ్యులు వెంకటరామిరెడ్డి, కవి వేలూరు ఎంగన్న, మురళీకృష్ణ, పివి రెడ్డి, తదితరులు తమ ప్రసంగాల్లో "కాసేపు నవ్వుకుందాం" పుస్తకం రచయిత తరిమెల అమర్నాథ్‌రెడ్డి తన జీవితంలో సమాజం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని రక్తదాన ఉద్యమంలో నిరంతరం కృషి చేస్తూనే సమాజంలో మూఢనమ్మకాలను పారద్రోలేందుకు పాఠశాలలు, కళాశాలల్లో ఎన్నో చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. ఇప్పటికే 13 పుస్తకాలను అమర్నాథ్‌రెడ్డి రచించారని "కాసేపు నవ్వుకుందాం" పుస్తకం 14వదని అందరూ చదవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సాయిబాబా కళాశాల కరస్పాండెంట్ బిఎల్ఎన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, డాక్టర్ నిర్మలారెడ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్స్ రమేష్‌నారాయణ, వెంకటరెడ్డి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి రమణ, విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి నరసింహప్ప, రిటైర్డ్ ప్రొఫెసర్ చంద్రశేఖర్‌రెడ్డి, డిప్యూటి మేయర్ విజయభాస్కర్‌రెడ్డి, మానవహక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎస్ఎం బాష, డాక్టర్ ప్రసూన, ఇంటాక్ చైర్మన్ రాంకుమార్‌రెడ్డి, జనవిజ్ఞానవేదిక నాయకులు ప్రేమ్‌కుమార్, వివేకానంద యోగా కేంద్రం ముఖ్యులు రాజశేఖర్‌రెడ్డి, కవులు శాంతి నారాయణ, ఆకుపచ్చ వెంకటేశులు, జూటూరు తులసిదాసు, శ్యాం సుందర్‌శాస్త్రి, ఆశ్రయ అనాధాశ్రమం నిర్వాహకులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# బలహీనవర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

-టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు



**అనంతపురం జనవరి 18 ప్రభాతవార్త**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజకీయ ప్రాధాన్యత కల్పించిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు పేర్కొన్నారు. ఆదివారం ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా అనంతపురం జిల్లా కేంద్రంలో పలుచోట్ల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే పలు సేవా కార్యక్రమాలలో కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జడ్పీ కార్యాలయం, ఆర్ట్స్ కళాశాల వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోహార్ ఎన్టీఆర్ నినాదాలతో పరిసర ప్రాంతాలు హోరెత్తాయి. ఆర్టీసీ బస్టాండ్ డిపో వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి వద్ద జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు మన మధ్య లేకపోయినా ఆయన్ని ప్రతి ఒక్కరు స్మరించుకుంటున్నారన్నారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలలోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని అంత బలం తెలుగుదేశం పార్టీకే ఉందని ఈ సందర్భంగా తెలిపారు. పేదవాడ ఆకలి నుంచి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు రాష్ట్రంలో చేపడుతున్నారన్నారు.

02ATP18_02ATP18.qxd 18-01-2026 PM 11:40 Page 1



## ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ గుండముల తిప్పేస్వామి.

**మడకశిర టౌన్ జనవరి 18 ప్రభాతవార్త**

మడకశిర పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నందమూరి తారకరామారావు 30 వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, నాయకులు కార్యకర్తలతో కలిసి ఆదివారం ఉదయం నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎన్టీరామారావు పార్టీ స్థాపించినప్పటి నుండి ప్రజాసేవకుడిగా పనిచేశారు ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ నాయకులకు పార్టీ ఎక్కువగా ప్రధాన్యత ఇచ్చేదన్నారు ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పథకాలు రెండు రూపాయల కిలో బియ్యాన్ని ప్రజలకు అందించిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందన్నారు. అలాగే ఈనెల 23వ తేదీన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మడకశిర నియోజకవర్గంలో 10 వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమం మడకశిరలో ఉందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ.మున్సిపల్ ఛైర్మన్ నరసింహ రాజు. మాజీ సర్పంచ్ చంద్రప్ప. కన్వీనర్ లు నాగరాజు. జిల్లా అధికార ప్రతినిధి లు నాగేంద్ర. ఓబులేసు. సింగల్ విండో అధ్యక్షులు కన్వీనర్లు, వైస్ ఛైర్మన్ వెంకట లక్ష్మమ్మ. కౌన్సిలర్లు ఉమాశంకర్. బలరాం. ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు. ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు మారుతి. బీసీ సెల్ తాలూకా అధ్యక్షులు అశ్వత్త నారాయణ.నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**చిలమత్తూరు, జనవరి 18 ప్రభాతవార్త**



ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలను ఆదివారం చిలమత్తూరు మండల కేంద్రంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల స్వరం అసెంబ్లీలో వినిపించేందుకు ఎన్టీఆర్ చేసిన కృషి అమోఘమన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసిల అభివృద్ధికి పాటు పడింది ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని దేశ వ్యాప్తంగా తెలిసేలా చేసింది ఎన్టీఆర్ అని నాయకులు పేర్కొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు, మండల సీనియర్ నాయకులు, ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పేరు మార్పు దుర్మార్గం



ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

**చిలమత్తూరు, జనవరి 18 ప్రభాతవార్త**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్పు దుర్మార్గమైన చర్యని సిపిఎం నాయకులు ఖండించారు. ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధించాలని కోరుతూ ఆదివారం చిలమత్తూరు మండలంలోని వీరాపురం, వెంకటాపురం గ్రామాల్లో సిపిఎం నాయకులు ఇంటింటికి వెళ్లి ఉపాధి హామీ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ వలసలను నివారించడానికి 2005లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిందని చెప్పారు. దీన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విబి జి రామ్ జి పేరుతో కొత్త చట్టాన్ని తీసుకొచ్చిందని, దీంతో ఉపాధి కూలీలకు తీవ్ర నష్టమని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రామచంద్ర, సుధాకర్, వ్యవసాయ కార్మికులు ఆదినారాయణప్ప, శంకర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల పితామహునికి ఘన నివాళులు



ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

**లేపాక్షి, జనవరి 18 ప్రభాతవార్త**

సంక్షేమ పథకాల పితామహుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుకు మండల కేంద్రమైన లేపాక్షిలో టిడిపి శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలు టిడిపి మండల కన్వీనర్ అభిలాష ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప, జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆనంద్‌కుమార్, తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్‌టి రామారావు విశేష సేవలు అందించారన్నారు. అన్ని వర్గాలవారికి సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌దే అన్నారు. అదేవిధంగా రైతాంగ అభివృద్ధికి పలు డ్యాములు, కాలువల నిర్మాణాలను ప్రారంభించారన్నారు. హిందూపురం నియోజకవర్గం సస్యశ్యామలం చేస్తున్న హంద్రీనీవా కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. హిందూపురం నియోజకవర్గాన్ని విద్యా హబ్‌గా చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. అనంతరం టిడిపి నాయకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హిందూపురంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరానికి టిడిపి నాయకులు బైకుల్లో ర్యాలీగా తరలివెళ్లారు, ఈ రక్తదాన శిబిరంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆనంద్‌కుమార్, గోవిందులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సూర్యప్రకాష్, సిరివరం కిష్టప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాలక్క, నరసింహులు, గలిబిపల్లి శివశంకర్, గోవిందు, డిష్ మంజు, కొండూరు ప్రభాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, షేక్షావలి, అరుణ, ప్రభాకర్‌రెడ్డి, కొండూరు సర్పంచు సిద్ధార్థ్, శివప్ప, సిద్ధలింగప్ప, డైరీ శ్రీరామప్ప, బ్యాంకు నాగరాజు, శ్రీరామ్‌రెడ్డి, బయసపల్లి రవి, తిప్పారెడ్డి, సిరివరం అనిల్, లేపాక్షి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

- కారణజన్ముడు ఎన్టీఆర్ - ఎంపీపీ జడ్పిటిసి

**అగళి, జనవరి18 ప్రభాతవార్త**



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జడ్పిటిసి ఎంపీపీ తదితరులు

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వర్ధంతి వేడుకలను మండల కేంద్రమైన ఆగాలిలో ఘనంగా జరుపుకున్నారు ముందుగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి జడ్పిటిసి కార్యాలయంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు అనంతరం బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి జడ్పిటిసి ఉమేష్ ఎంపీపీ రేణుక కామరాజు కన్వీనర్ కన్వర్ తిప్పే స్వామి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు అనంతరం జడ్పిటిసి ఎంపీపీ మాట్లాడుతూ ఎన్టీఆర్ కారణజన్ముడని కేవలం పార్టీ పెట్టి 9 నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత వారిదని, పేదల కోసం నిరంతరం శ్రమించార్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బసవరాజు తెలుగుదేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసమూర్తి లెటర్ శివకుమార్ డీలర్లు రాజన్న బసవరాజు పవన్ శశి నాయకులు నరసింహప్ప షౌకత్ అలీ రవి కుమార్ కర్రీ అన్న నారాయణప్ప గుండా నందీష్ రాజన్న వెంకటేష్ శివలింగప్ప రఘు రాజగోపాల్ గుర్నాథ్ లింగరాజు రామచంద్రప్ప మల్లేష్ పాల్గొన్నారు

## పేదల పెన్నిధి ఎన్టీ రామారావు

**రొళ్ల జనవరి18 ప్రభాత వార్త**



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన దృశ్యం

టిడిపి పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వర్ధంతి వేడుకలను రొళ్ల మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు వైభవంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా బస్టాండ్ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ శ్రేణులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు వారు మాట్లాడుతూ.. తెలుగు తేజాన్ని, తెలుగు ప్రజల ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలలకు చాటి చెప్పిన మహానాయకుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ సరికొత్త రాజకీయ చైతన్యానికి తెరలేపిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. కిలో రెండు రూపాయలకే బియ్యం పథకం,మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పటేల్-పట్వారి వ్యవస్థ రద్దు, కార్మికులకు పక్కా గృహాలు వంటి సంక్షేమ పథకాల ద్వారా బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మడకశిర మార్కెట్ ఆడ్ చైర్మన్ గురుమూర్తి,మాజీ జెడ్పిటిసి సన్నతిమ్మప్ప మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రెగౌడ్,మండల క్లస్టర్ కో కన్వీనర్ మారుతీ, మండల బీసీ సెల్ అధ్యక్షులు నాగరాజ్ ,మాజీ ఎంపీపీలు కృష్టప్ప,పాండురంగప్ప,గుడ్డు గురీకి మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి,పార్టీ సీనియర్ నాయకులు డి. నాగరాజు, ముదుపేగౌడ్, నారాయణప్ప,నాగేంద్ర నాగరాజు,శ్రీనివాసులు, రామకృష్ణ, మూర్తి,కృష్ణమూర్తి, యువ నాయకులు ఆనంద్, భరత్ ,హేమంత్, రియాజ్,రాజ కుమార్,నారాయణప్ప,బూత్ కన్వీనర్ లు,యూనిట్ ఇంచార్జులు పాల్గొన్నారు.

## పెట్రోల్ కొలతల్లో కోత... 4 లీటర్లకు అర లీటరే లోడింగ్...!!

-గోరంట్లలోని...హెచ్‌పి పెట్రోల్ బంక్‌లో వివాదం



ద్విచక్ర వాహనంలోని పెట్రోల్‌ను కొలతలు వేస్తున్న దృశ్యం

**గోరంట్ల, జనవరి 18 ప్రభాతవార్త**

గోరంట్ల పట్టణంలోని హిందుస్థాన్ పెట్రోల్ బంకులో పెట్రోల్ కొలతల్లో మోసం జరుగుతోందని 500 రూపాయల పెట్రోలు వేసుకుంటే కేవలం 50 రూపాయలు పెట్రోల్ మాత్రమే ద్విచక్ర వాహనం ట్యాంకులో వేశారని ఇంత వ్యత్యాసం ఎలా వస్తుందని తీవ్ర స్థాయిలో మండిపడ్డాడు పెట్రోల్ వినియోగ దారుడు టిడిపి నేత మల్లాపల్లి మహమ్మద్. మహమ్మద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం మధ్యాహ్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదురుగా ఉన్న హెచ్‌పి పెట్రోల్ బంకులో 500 రూపాయలకు పెట్రోల్ వేయమన్నామని అయితే రీడింగ్ 500కు చూపించారు గాని ట్యాంకులోకి అందుకు సరిపడా పెట్రోలు వేయకుండా మోసం చేశారని అది గమనించకుండా అక్కడ నుంచి కొంత దూరం వెళ్లి చూస్తే ద్విచక్ర వాహనం డిస్‌ప్లేలో పెట్రోల్ లేనట్టుగా చూపించడంతో అనుమానం వచ్చి తిరిగి పెట్రోల్ బంకులో నిర్వాహకులను అడిగితే నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ద్విచక్రవాహంలోని పెట్రోల్ బయటికి తీసి కొలత వేయగా అందులో కేవలం అర లీటర్ దాకా మాత్రమే ఉన్నట్లు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో మా వైపు నుంచి ఏదో ఎక్కడో పొరపాటు జరిగిందని మరో మారు ఆ వినియోగదారునికి 500 రూపాయలు పెట్రోల్ వేసి పంపడంతో వివాదం సద్దుమణిగింది.

## గోరంట్లలో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు నూతన కమిటీ

-అధ్యక్షునిగా...రెడ్ క్రాస్ జిల్లా ఛైర్మన్ జిఎం సురేష్ ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ

**గోరంట్ల, జనవరి 18 ప్రభాతవార్త**

గోరంట్ల పట్టణంలో నూతనంగా ఛత్రపతి శివాజీ హిందూ సేవాసమితి కమిటీ ఏర్పాటుకు గుమ్మయ్యగారిపల్లి మారెమ్మదేవి ఆలయంలో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 35 మంది హిందూ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సమావేశం హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం గోరంట్ల పట్టణంలో ఆవిష్కరణ చేయాలని ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఛత్రపతి శివాజీ హిందూ సామ్రాజ్య స్థాపన కొరకు చేసిన సేవలు కొనియాడారు.

## బీపీ, షుగర్ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి.

**ధర్మవరంటౌన్, జనవరి 18 ప్రభాతవార్త**

బీపీ, షుగర్ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని స్పందన ఆస్పత్రి వైద్యులు బషీర్, సోనియాలు సూచించారు. స్థానిక స్పందన ఆస్పత్రిలో ఆదివారం బీపీ, షుగర్ పరీక్షల వైద్యశిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ... నేటి సమాజంలోబీపీ, షుగర్ సర్వసాధారణమని, వీటి పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. శిబిరంలో షుగర్, బీపీ లక్షణాలు తీసుకోవాల్సిన. జాగ్రత్తలు, ఆహారం గురించి వివరించారు. ఈ శిబిరంలో 48 మందికి పరీక్షలు నిర్వహించారు.



బీపీ, షుగర్ గురించి వివరిస్తున్న వైద్యులు బషీర్

## రాష్ట్రంలో విగ్రహాలు పెట్టించుకునే అర్హత ఆ ఇద్దరికే ఉంది...!

సమాజంలో మార్పులకు అంబేద్కర్,ఎన్టీఆర్ గారే నాంది పలికారు...!

ధర్మవరం ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్...!



ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పరిటాల శ్రీరామ్.

**ధర్మవరం,జనవరి18,ప్రభాతవార్త**

రాష్ట్రంలో విగ్రహాలు పెట్టించుకునే అర్హత, స్థాయి ఉన్న వ్యక్తులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. పట్టణంలోని గాంధీనగర్‌లో ఉన్న టిడిపి కార్యాలయంలో శ్రీరామ్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు వందలాది మంది నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొత్తపేటలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక మార్పు చూపించిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఆ రోజు ఉన్న పరిస్థితుల్లో తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. ఎన్టీఆర్ ఆరోజు తీసుకొచ్చిన మార్పు ప్రతి ఒక్కరి జీవితంలో కనిపిస్తోందన్నారు. ఈ రాష్ట్రంలో ఎక్కడ ఎన్టీఆర్ విగ్రహం కనపడినా అక్కడ ఒక స్ఫూర్తిగా మనకు దిశ నిర్దేశం చేస్తున్నట్లు ఉంటుందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దేశంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించారన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన స్థానం ఉండాలని ఎన్టీఆర్ పరితపించారన్నారు. తెలుగు రాష్ట్రాలు ఉన్నంతవరకు ఎన్టీఆర్ అనే పేరు చిరస్మరణీయంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, పరిశేసుధాకర్, లక్ష్మన్న, నాగూర్ హుస్సేన్, పురుషోత్తంగౌడ్, సంధారాఘవ, చింతపులుసు పెద్దన్న, రాళ్లపల్లిషరీఫ్, అంబటిసనత్, మాధవరెడ్డి, బొట్టుకిష్ట, జింకాపురుషోత్తమ్, కొత్తపేట ఆది, తలారి చంద్ర మోహన్, రాంపురం శీన, గంగారపు రవి,చట్టాలక్ష్మీనారాయణ, జింకల రాజన్న, గుడిపాటికిశోర్, కేశగాళ్లశీన, పూజామొబైల్ సాయి, చీమలరామాంజి, టైలర్ గోపాల్, వీరప్ప, శీలామూర్తి, అత్తర్ రహీంబాషా, రామకృష్ణ, అడ్రామహేశ్, మాబు సాబ్,అశోక్, చిన్నూరు విజయ్, చికెన్ రాము,ఇర్షాద్, రాఘవరెడ్డి, గరుగువెంగప్ప, పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



ఎన్టీఆర్ విగ్రహం వద్దని వాళ్ళు నడిపిస్తున్న కూటమి నాయకులు

**బుక్కపట్నం, జనవరి 18, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన బుక్కపట్నంలోని ఎన్టీఆర్ కూడలిలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి ఆదివారం కూటమి ప్రభుత్వం నాయకులు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు తోట అనిల్ కుమార్, తాగునీటి సంఘం ఉపాధ్యక్షుడు దేవి శెట్టి సంజీవ రాయుడు, సత్తి, సూరీల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నందమూరి తారక రామారావు 1983లో ముఖ్యమంత్రి కాగానే నిరుపేదల సంక్షేమమే పరమావధిగా భావించి పరిపాలన చేసిన గొప్ప వ్యక్తిగా కొనియాడారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు గా భావించి భావంతో పరిపాలన చేసిన ఏకైక ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అన్నారు. రెండు రూపాయల కిలో బియ్యం, హంద్రీనీవా కాలువ నిర్మాణానికి శంకుస్థాపన, మహిళలను రాజకీయంగా బలోపేతం చేయడం, మహిళా రిజర్వేషన్లను ప్రవేశపెట్టడం, బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ ద్వారా పెద్దపెద్ద పదవులు కట్టబెట్టడం, కులమతాలకు అతీతంగా ప్రజలను ఏకతాటిపై తీసుకొచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ పూర్తిగా తీసుకొని ఉన్నతంగా ఎదిగినప్పుడే ఆయన ఘనమైన నివాళి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి టిసీ దీపిక టి20 క్రికెట్ విజేతగా మడకశిర జట్టు



విజేతలకు బహుమతులు అందజేసిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్ జనవరి 18 ప్రభతవార్త.**

మడకశిర పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సింహగిరి క్రికెట్ అసోసియేషన్ తరపున జిల్లాస్థాయి టీసీ, దీపిక టి20 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఆదివారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరై టీసీ,దీపిక టి20 క్రికెట్ ఫైనల్ మ్యాచ్ లో మడకశిర జట్టు మరియు హిందూపురం జట్టు తలపడగా విజేతగా నిలిచిన మడకశిర జట్టు కెప్టెన్ భక్తర్ 50 వేల బహుమతి క్రికెట్ కప్పును మరియు వైటీ ప్రభాకర్ రెడ్డి రన్నర్ గా నిలిచిన హిందూపురం జట్టు కెప్టెన్ కు 25 వేల నగదు క్రికెట్ కప్పును ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ జిల్లాలోని మడకశిరకు మంచి పేరు తెచ్చిన క్రీడాకారులను అభినందించి మరియు టి20 బ్లైండ్ వరల్డ్ కప్ విజయతగా నిలిచిన ఇండియాకు కెప్టెన్గా వ్యవహరించిన మడకశిర ప్రాంతమైన తీసి దీపికను అందరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగ వకలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ. మున్సిపల్ ఛైర్మన్ నరసింహ రాజు.సింహగిరి క్రికెట్ అసోసియేషన్ సభ్యులు. కన్వీనర్ నాగరాజు.జైపాల్. మల్లికార్జున, పుల్లయ్య. తదితరులు పాల్గొన్నారు.

## హత్యకు గురైన మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి



మృతుడు మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె, తెదేపా నాయకులు

**కొత్తచెరువు జనవరి 18 ప్రభాతవార్త**

కొత్తచెరువు మండలం తిప్పా పట్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త సాఫ్ట్వేర్ ఇంజనీర్ మదినేని మహేష్ ఇటీవల హత్యకురు కావడం జరిగింది ఆదివారం పుట్టపర్తి శాసనసభ్య రాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి తిప్పా పట్లపల్లి గ్రామానికి వెళ్లి మృతుడు మహేష్ కుటుంబ సభ్యులు శోక సంద్రంలో ఉన్న తల్లి నాగేంద్రమ్మ ను ఓదార్చారు తెలుగుదేశం పార్టీ మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఆ తర్వాత అక్కడే ఉన్న టిడిపి కార్యకర్త ఆది నివాసానికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అన్ని విధాలుగా టిడిపి మీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు పల్లె కుటుంబం ప్రజలకు టిడిపి కార్యకర్తల సంక్షేమం కోసమే పని చేస్తుందని భరోసా ఇచ్చారు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సిండికేట్ నగర్‌లో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**అనంతపురం రూరల్, జనవరి 18 ప్రభాతవార్త**



ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసిన వాళ్ళ అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్ మండలం సిండికేట్ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రాచా నపల్లి టీడీపీ నాయకులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు మరణం లేని మహారాజుగా వెలుగొందుతున్నారని బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావుఅనికొనిఆడారు అంతే కాకుండా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత కూడు గూడు గుడ్డ అనే నినాదంతో పేదలకు పక్కా గృహాలు రెండు రూపాయలకే కిలో బియ్యం, చీర దోవతి కార్యక్రమాలను తీసుకొచ్చిన ఘనత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు దని కొనియాడారు ఈ కార్యక్రమంలో టిడీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్

- రూరల్ మండల టీడీపీ నాయకులు

**అనంతపురం రూరల్, జనవరి 18 ప్రభాతవార్త**



కురుకుంటలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని రూరల్ మండల టీడీపీ నాయకులు తెలి పారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఆదివారం రూరల్ మండలం కురుకుంట గ్రామంలో ఎన్టీఆర్ చిత్రపటానికి వూలవూలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు మన మధ్య లేకపోయినా ఆయన్ని ప్రతి ఒక్కరు స్మరించుకుంటున్నారన్నారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలలోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని అంత బలం తెలుగుదేశం పార్టీకే ఉందని ఈ సందర్భంగా తెలిపారు. పేదవాడ ఆకలి నుంచి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు రాష్ట్రంలో చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, మాజీ కన్వీనర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరంతో ఎన్టీఆర్‌కు నివాళి

హిందూపురంలో ఘనంగా వేడుకలు



ఎన్టీఆర్‌కు అర్పిస్తున్న నాయకులు



రక్తదానం చేస్తున్న శ్రీనివాసరావు



అన్నదానం చేస్తున్న దృశ్యం

**హిందూపురం జనవరి 18 ప్రభాతవార్త**

ఆంధ్రుల ఆరాధ్య నాయకుడు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా హిందూపురంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా వేడుకలు జరిగాయి స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యదర్శి శ్రీనివాసరావు, పిఎలు వీరయ్య, బాలాజీ తో పాటు డైరెక్టర్లు ఆనంద్, చంద్రమోహన్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేయడం విశేషం. 345 మంది రక్తదానం చేయగా తిరుపతి ఎన్టీఆర్ ట్రస్ట్ రక్తనిధికి సేకరించిన పంపించారు. అంతకుముందు పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహాలకు ప్రత్యేకంగా పుష్పాలతో అలంకరించగా పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూలమాలలు వేసి ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. మాజీ ఎమ్మెల్యే సీసీ వెంకటరాముడు అనారోగ్యంతో ఉన్నప్పటికీ ఇంటిలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హిందూపురంలో ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రిగా ఎన్టి రామారావు పని చేసిన సమయంలో తన పెద్ద కుమారుడుగా సిసి వెంకటరాముడును ఎన్టీఆర్ ఆప్యాయంగా సంబోధించేవాడు. అలనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వేడుకల్లో మున్సిపల్ ఛైర్మన్ రమేష్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అశ్వత రెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ అనిల్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, సీనియర్ నాయకులు మంగేష్, నెట్టప్ప, మాజీ అధ్యక్షులు అంజనప్ప, అరుణాచల రెడ్డి, కౌన్సిలర్ రాఘవేంద్ర, టిఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు యుగంధర్, పవన్ కుమార్, హిందూపురం మండల పార్టీ కన్వీనర్ రాము, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు. హిందూపురం మండల కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

.అనంతపురం న్యూటౌన్, జనవరి 18 ప్రభాతవార్త

జాతీయస్థాయిలో ఏడు ప్రధాన ఉపాధ్యాయ సంఘాలు అఖిలభారత జాయింట్ యాక్షన్ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ గా ఏర్పడి, దీని ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికై చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అనంతపురం జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు తెలియజేశారు.

స్టీరింగ్ కమిటీ సభ్యులు రమణారెడ్డి(ఎస్ టి యు), కోటేశ్వరప్ప(యుటిఎఫ్) వెంకటరత్నం(ఆప్త) రామాంజనేయులు, గోవింద రాజులు, గోపాల్ రెడ్డి మాట్లాడుతూ. 2010 కంటే ముందు నియామ కం పొందిన దేశంలో 30 లక్షల మంది ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష మినహా యింపు ఇవ్వాలని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పలు ఉపాధ్యాయ సంఘాలు ఇప్పటికే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేశాయని, కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి సుప్రీంకోర్టు నందు రివ్యూ పిటిషన్ వేయాలి లేదా పార్లమెంట్ లో చట్టం వేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాత పెన్షన్ అమలు చేయాల ని, కొన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రతిపాదించిన జిపిఎస్, యుపిఎస్ వంటి పెన్షన్లను ఉద్యోగ,ఉపాధ్యాయులను ఇప్పటికే తిరస్కరించారనీ, పాత పెన్షన్ అమలు చేయడం తప్ప ఏ ఇతర ప్రత్యామ్యా న్ని కోరుకోవడం లేదని, జాతీయ విద్యా విధానంలో లోపాలను సవరణలు చేపట్టి అమలు చేయాలని, ఎన్సీ ఈఆర్టీ సిలబస్‌ను అమలు చేయడం తగదని, రాష్ట్ర ప్రభుత్వాలకు స్వేచ్ఛనిచ్చి ఎస్ఎస్సి ఇఆర్టి సిలబస్‌కు ప్రాధాన్య ఇస్తూ మాతృభాషలో బోధనకు ప్రాధా న్యత ఇవ్వాలని, ప్రభుత్వ పాఠశాలలో బోధ నేతర పనులు వలన విద్యా విధానం కుంటు పడుతుం దని, బోధ నేతర పనులు చేయడానికి నాన్ టీచింగ్ సిబ్బందితో ప్రత్యామ్నా యంగా ఏర్పాటు చేయాలని, పాఠశాలల విలీనం ప్రతిపాదనలను రద్దు చేయాలని, దేశంలో ఖాళీగా ఉన్న పది లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, కేజీబీవీ తదితర విద్యాశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యా యులను రెగ్యులర్ చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారానికై కోరుతూ జాతీయస్థాయిలో ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5 తేదీన చలో ఢిల్లీ కార్యక్రమానికి అనంతపురం జిల్లాలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయకులు సూర్యుడు, శంకరమూర్తి, రాజశేఖర్, ఫణి భూషణ్, మురళి మోహన్, ప్రభాకర్ రెడ్డి, నాగేంద్ర చంద్రమోహన్, నారాయణ, అనిల్ , నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

# ఏపీటీఎఫ్ కు గుడ్ బై చెప్పిన ఉద్యమ నేత హనుమప్ప

## రాష్ట్ర సంఘం నిరంకుశ వైఖరి కారణంగానే సంఘాన్ని వీడ వలసి వచ్చింది

అనంతపురం న్యూటౌన్, జనవరి 18 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ ( 257) ను వీడుతున్నందుకు ఒకింత బాధగా ఉంది. రెండున్నర దశాబ్దాల ప్రస్థానంలో సామాన్య కార్యకర్తగా,సబ్ కమిటీ సభ్యునిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కౌన్సిలర్ గా అనేక స్థాయిల్లో ఉపాధ్యాయ సమస్యల సాధనకు ఏపీటీఎఫ్ 257 అభివృద్ధికి ఎంతో కృషి చేశాను . కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నట్లు పదవులు రానందుకు ఏపీటీఎఫ్ 257 ను వీడడం లేదు. పదవుల కోసం ఏపీటీఎఫ్ 1938 లో చేరడం లేదు అని ఉపాధ్యాయ ఉద్యమ నేత, ఏపీటీఎఫ్ 257 సీనియర్ నేత హనుమప్ప పేర్కొన్నారు. ఆదివారం ఏపీటీఎఫ్ 1938 లో ఆయన చేరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పనిచేసే క్రమంలో పదవులు వస్తూ ఉంటాయి, పోతూ ఉంటాయి. కొత్త తరం ఎదిగే క్రమంలో పాతతరం పదవులు వదులుకోవడం, కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించడం, సంఘాల మనుగడకు అవసరమని నా అభిప్రాయం. రాష్ట్రంలో ప్రభుత్వం మాత్రమే మారింది, ఉపాధ్యాయుల సమస్యలు మారలేదు. ఉపాధ్యాయుల జీతము మార లేదు, జీవితము మారలేదు. ప్రభుత్వం ఏదైనా, పాలకులు ఎవరైనా, ఉపాధ్యాయ సమస్యల సాధనే సంఘానికి అజెండాగా ఉండాలి. అయితే గత రెండు సంవత్సరాలుగా ఏపీటీఎఫ్ (257) రాష్ట్ర సంఘం ఉపాధ్యాయ సమస్యల సాధనను గాలికి వదిలేసి, పాలక వర్గం మెప్పుకోసం ముందుకు వెళుతుంది అనేది నాతో పాటు రాష్ట్రంలో చాలామంది ఏపీటీఎఫ్ (257) నాయకుల అభిప్రాయం. ఇటీవల జరిగిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ మద్దతుతో రఘువర్మ పోటీ చేయడం ఒక ఉదాహరణ. ఉపాధ్యాయ అజెండా వీడిన రాష్ట్ర సంఘం నిర్ణయాల ఫలి తమే రఘువర్మ ఓటమి. దీనిని ప్రశ్నిస్తే సంఘ భావజాలం మా రుతుందని పాలకపక్షం కనుసన్న ల్లో సంఘం పనిచేస్తుందని వివరిస్తే నిరంకుశంగా, అలాంటి వారిని సంఘం నుండి సస్పెండ్ చేయడం, రాజకీయ కుట్రలతో ఓడించడం సహించలేక ఆత్మ గౌరవం కోసం, ప్రజాస్వామ్య విలువల తో నడుస్తున్న ఏపీటీఎఫ్ 1938లో నాతోపాటు ఉరవకొండ, విడపనకల్, వజ్రకరూరు, గుంతకల్ మున్సిపాలిటీ మండలాల కు చెందిన నా అనుచరులు 50 మంది ఏపీటీఎఫ్ (257)నుండి ఏపీటీఎఫ్ 1938 లో చేరుతున్నాము. రాష్ట్రవ్యాప్తంగా ప్రగతిశీల అభ్యుద యవాదులు, ప్రజాస్వామ్యవాద నాయకులు, కార్యకర్తలు ఏపీటీఎఫ్ 257 రాష్ట్ర నాయకత్వ నియంతృత్వ పోకడలు నచ్చక సంఘాన్ని వీడడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.



ఏపీటీఎఫ్ 1938 సభ్యత్వం తీసుకుంటున్న ఉద్యమ నేత హనుమప్ప

# నిరుపేదల సంక్షేమానికి పాటుపడ్డ మహానేత ఎన్టీఆర్

## - ఎన్టీఆర్ సేవలు రాజకీయాలకే వన్నె తెచ్చాయంటూ కొనియాడిన టిడిపి నేతలు - ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

పామిడి, జనవరి 18 ప్రభాతవార్త

అప్పటి కాంగ్రెస్ అరాచక పాలనకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీఆర్ ప్రజల అభిమానంతో అధికారాన్ని చేపట్టి మద్యపాన నిషే దం, రెండు రూపాలకే కిలో బియ్యం ఇతరత్ర పథకా లను తీసుకొచ్చి నిరుపేదల సంక్షేమానికి పాటుపడ్డ మహానేత అని పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరి, క్లస్టర్ ఇన్‌చార్జ్ జింకల సంజీవకుమార్ పేర్కొన్నారు. టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతిని పురష్కరించుకుని ఆదివారం పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆపార్టీ శ్రేణులు సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు బ్రెడ్లను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సినిమా రంగంలో ప్రత్యేకమైన గుర్తిం పును సంపాదించి రాజకీయాల్లోకి వచ్చిన అనతి కాలంలోనే ముఖ్యమంత్రి పదవిని అధిరోహి ంచిన ఎన్టీఆర్ ప్రజాభ్యున్నతికి పాటుపడ్డ మహోన్నతుడని కొనియాడారు. రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూనే నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భారతదేశంలో తెలుగువాడి ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసి రాష్ట్రా నికి అందించిన సేవలు రాజకీయాలకే వన్నె తెచ్చాయని తెలియజేస్తూ ప్రతిఒక్కరూ ఆయన ఆశయాలకు అనుగు ణంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్ర మంలో పట్టణ, రూరల్ కన్వీనర్లు బొమ్మా మోహన్, సురేష్‌రెడ్డి, నగరపం చాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌పీర, మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌రఫీ, నాయకులు రాజేష్‌నాయక్, గాధిలి ంగగౌడ్, మారుతీవరప్ర సాద్‌రెడ్డి, కరూరు శివశంకర్, రంగస్వామి, ఆనంద్, సుధ ర్శన్, వెంకటేష్, శ్రీనివాసులు, బోయ శేఖర్, రాజు, దేవదాస్, నిరంజన్, ఓబులేసు, సుంకప్ప తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పిస్తున్న టిడిపి శ్రేణులు.



రోడులకు పండ్లు, బ్రెడ్లను అందజేస్తున్న టిడిపి శ్రేణులు.

# రహదారి భద్రత పాటిద్దాం... రవాణా శాఖ అధికారి డిఎం వరప్రసాద్

కదిరి జనవరి 18 (ప్రబాత వార్త)...

ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని మోటార్ వాహనాల అధికారి డిఎం వరప్రసాద్ పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణంలోని శ్రీమత్ ఖాదిరి లక్ష్మీనరసింహస్వామి టాక్సీ అండ్ గూడ్స్ యజమానులకు రహదారి భద్రతలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సి న బాధ్యత ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండాలని అధిక వేగంతో వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందన్నారు. రహదారిపై వాహనాలు నడిపే ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని ప్రమాదం నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రవాణా శాఖ అధికారి రాజేష్, వాహన యజమానులు డ్రైవర్లు పాల్గొన్నారు.

# డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ

అనంతపురం కలెక్టరేట్ జనవరి 18 ప్రభాతవార్త విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా అనంతపురం ,శ్రీ సత్య సాయి జిల్లా, తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు.

# శింగనమలలో ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు

శింగనమల జనవరి 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆత్మ రామ దేవాలయం నందు ఆదివారం నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు టీడీపి మండలకన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమా లవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు రోగులకు పండ్లు. బ్రెడ్లు.పంపిణీ చేశా రు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యనిర్వాక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి. సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్ రెడ్డి.అబ్దుల్ జిలాన్ సాబ్. సింగిల్ విండో అధ్యక్షుడు గుర్రం లక్ష్మీనారా యణ. శింగనమల ఆయకట్టు చైర్మ న్ సత్యనారాయణ. నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం ఆదినా రాయణ. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కాయల అనిల్ కుమార్ యాదవ్. మాసుల చంద్రమోహన్. మాజీ కన్వీనర్ గుత్తా ఆదినారాయణ. బ్యాళ్ల నాగేంద్ర. పెరవలి సర్పంచ్ రాజు. సి వెంక టేష్. కోయగూర పెద్దన్న. దేగల కిరణ్. మదిరేపల్లి రమణ. గ్రామం కమిటీ అధ్యక్షుడు వీరాంజనే యులు. జడేజా. శంకర్. బండి వెంకట నారాయణ. చెన్నయ్య. చిన్న లింగన్న. సత్యనారా యణ. శ్రీనివాస్ నాయక్ సుదర్శన్ నాయక్ శివ ఏరి స్వామి మాజీ ఎంపిటిసి వెంకట్ రాముడు నిధనవడా పెద్దన్న దాల్ వీర్ నారాయణ మదిరేపల్లి మోహన్ ఎస్సీ సెల్ ఎర్రిస్వామి ముంతా వెంక టేష్ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తు న్న టి డి పి నాయకులు.



రోగులకు బ్రెడ్లు పంపిణీ చేస్తున్న తెలుగు తమ్ముళ్లు

# వైసీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి

బుక్కరాయసముద్రం, జనవరి 18 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండలం కె.కె అగ్రహారం గ్రా మానికి చెందిన వైసీపీ కార్య కర్త బోయ నారాయణస్వామి మాతృ మూర్తి గత కొద్ది రోజుల క్రితం మాతృవినియోగంతో తీవ్ర విషాదంలో ఉన్న నారాయణస్వామి కుటుంబాన్ని ఆదివారం వైసీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎన్నారై కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి,పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతోపాటు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్,వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ పెన్నోఓబు లేష్,వైసీపీ నాయకులు వీరాంజనేయులు, కుటుంబాన్ని పరామర్శించారు. పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రాము, ఎంపిటీసీ కురబ చంద్ర,మాజీ సర్పంచు నారాయణ,వైసీపీ నాయకులు సూ ర్యనారాయణ రెడ్డి, రామక్రిష్ణరెడ్డి, ఓబిరెడ్డి, తిప్పారెడ్డి,తలారి శివయ్య ,కురుబ బాలప్ప,శ్రీరాములు, ఆది,కాయల శివయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వ్యక్తి మృతి టూ టౌన్ సీఐ శ్రీకాంత్ యాదవ్

అనంతపురం కలెక్టరేట్ జనవరి 18 ప్రభతవార్త

అనంతపురం నగరంలోని దివ్యశ్రీ హాస్పిటల్ సమీపంలో మృతి చెందిన వ్యక్తి సాకే వెంకటేష్ 32 అని టూ టౌన్ సిఐ శ్రీకాంత్ యాదవ్ చెప్పారు. శనివారం రాత్రి మద్యం మత్తులో మృతి చెందినట్లు గుర్తించమని సిఐ చెప్పారు. అనంతపురం నగరంలోని నివాసం ఉంటూ రెండేళ్ల క్రితం కుటుంబ వివాదాల్లో భాగంగా భార్యకు విడాకులు ఇచ్చి అప్పటినుండి మద్యానికి బానిసయ్యాడని మృతి నీ తల్లి సాకే నారాయణమ్మ చెప్పిందన్నారు. మృతిని తల్లి ఇచ్చిన ఫిర్యాదు నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ శ్రీకాంత్ యాదవ్ చెప్పారు.



మృతి చెందిన వ్యక్తి సాకే వెంకటేష్

# బుక్కరాయసముద్రం లో ఎన్టీఆర్ వర్ధంతి

బుక్కరాయసముద్రం, జనవరి 18 ప్రభావార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామా రావు 30వ వర్ధంతి సందర్భంగ ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివా ళు ర్పిం చారు.అనంతరం ఆయన చేసిన సేవలనుగురించి కొనియా డా రు.ఈ కార్యక్ర మంలో టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి రామలింగారెడ్డి,శ్రీధర్ బాబు, మండల కన్వీనరు లక్ష్మినారాయణ, సింగిల్‌విండో అధ్యక్షు లు కేశన్న టిడిపి నాయకులు అశోకుమార్,ఎస్. నారాయణ స్వామి,ఎస్‌కె వెం కటేష్, సన్నా, గురప్ప,తోపాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళుర్పిస్తున్న టిడిపి నాయకులు

# రెండు దశాబ్దాల తర్వాత మిత్రుల ఆత్మీయ కలయిక



రెండు దశాబ్దాల తర్వాత కలసి ఆత్మీయ సమ్మేళనం

అనంతపురం సిటీ .జనవరి 18.ప్రభాతవార్త

చియ్యేడు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 20062007 పూర్వ విద్యార్థులు రెండు దశాబ్దాల తర్వాత కలసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు. నాటి గురువులు 17 మందిని పిలిపించి గౌరవ పూర్వకంగా సన్మానిం చారు.70 మంది పూర్వపు విద్యార్థులు హాజరై చిన్ననాటి ఆత్మీయతను గుర్తు చేసుకున్నారు.సుదీర్ఘ కాలం తర్వాత కలిసిన మిత్రులు సందడి చేశారు.

# ఎన్టీఆర్‌కు ఘన నివాళి అర్పించిన ఆకుల బాబు

నార్పల జనవరి 18, ప్రభాతవార్త

నార్పల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీ రామారావు 30 వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయకుమార్ బాబు ఆదివారం ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆకుల బాబు మాట్లాడుతూ సామా న్యులను సైతం రాజకీయ అక్షరాలు నేర్పి సమాజంలో అందరూ సమానమే అన్న వరవడికి శ్రీకారం చుట్టిన ఘనత ఎన్టీ రామారావు గారికి దక్కుతుం దన్నారు. రామారావు గారి ఆశయా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. పార్టీ స్థాపించిన అనదికాలంలోనే ప్రభుత్వాన్ని స్థాపించి అప్పటి వరకు ఉన్న రాజకీయ పాలనను అంతం చేసి ప్రతి పేదవాడు కడుపునిండా భోజనం చేయాలనే సంకల్పంతో రెండు రూపాయలకే కిలో బియ్యం అందించారు. ప్రతి పెదవాడికి కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో ఢిల్లీ రాజకీయాలను సైతం కంపించేలా చేసి దేశం నలుమూలల తెలుగువాడి పేరు వినిపించేలా చేసిన గొప్ప నాయకుడు నందమూరి తారక రామారావు అన్నారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఆకుల బాబు

# గుంటి కింద సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు

గార్లదిన్నె, జనవరి 18,ప్రభాతవార్త:

గార్లదిన్నె మండలంలోని కోటంక గ్రామంలో వెలసిన గుంటికింద సుబ్రహ్మణ్యస్వామికి ఆదివారం భక్తిశ్రద్ధ లతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని పుష్పా లం కరణతో సుందరంగా అలంకరించగా ఆలయం దివ్యకాంతులతో శోభిల్లి ంది. పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రధానార్చకులు వైద్యం రామాచార్యులు ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక ఆరాధనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.



గుంటికింద సుబ్రహ్మణ్య స్వామి

# ఎన్‌టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.

. గార్లదిన్నె, జనవరి 18,ప్రభాత వార్త: తెలుగు జాతి కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి, తెలుగు ప్రజల ఆత్మగౌర వానికి ప్రతీకగా నిలిచిన విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, స్వర్గీయ నందమూరి తారకరా మారావు 30వ వర్ధంతి సంద ర్భంగా ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి గార్లదిన్నె మండలం మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా నాయకులు ఎన్‌టీఆర్ తెలుగు జాతికి చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమం అనంతరం బస్టాండ్ మరియు పిహెచ్సీ నందు చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్‌ను పంపిణీ చేసి సేవాభావాన్ని చాటారు.ఈ కార్యక్రమంలో గార్లదిన్నెటీడీపీ మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహనీయుని స్మరణలో భాగస్వాములయ్యారు..



ఎన్‌టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా బస్టాండ్‌లో బ్రెడ్ పంపిణీ..

# ఉరుసు ఉత్సవంలో చేతివాటం ప్రదర్శించిన దొంగలు

శింగనమల జనవరి 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గత మూడు రోజులుగా జరుగుతున్న హజరత్ సయ్యద్ సాలార్ మసూద్ గాజి ఉరుసు ఉత్సవాలలో బతుకు తెరువు కోసం వివిధ రకాల దుకాణాలు ఏర్పాటు చేసుకున్న కొందరు వ్యాపారస్తుల దుకాణలలో శనివారం అర్ధరాత్రి కొందరు యువకులు దుకాణం యజమానులు నిద్రిస్తున్న సమయంలో తమ చేతివాటం చేతివాటం ప్రదర్శించి పలు దుకాణాలలో చోరీలకు పాల్పడ్డారు. ఆదివారం ఉదయం నిద్ర లేవగానే వివిధ రకాల వస్తువులు బొమ్మలు. గాజులు. తాము వస్తువులు తెచ్చుకున్న ఆటోల బ్యాటరీ తీసుకుపోవడం గమనించి వారు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. చోరీలకు పాల్పడ్డ వారిని పట్టుకుని శిక్షించాలన్నారు.

# హజరత్ సయ్యద్ సాలార్ మసూద్ గాజీ స్వామి పూజా కార్యక్రమంలో బలపనూరు అశోక్

## అందరి కోరికలు తీర్చే మహిమాన్వితుడు మసూద్ గాజీ స్వామిమాజీమంత్రి. మాజీ ఎమ్మెల్సీ శమంతకమణి

శింగనమల జనవరి 18 ప్రభాతవార్త మండల కేంద్రం లో గత మూడు రోజులుగా జరుగుతున్న హజరత్ సయ్యద్ సాలార్ మసూద్ గాజి స్వామి ఉరుసు ఉత్సవా లలో ఆదివారం మాజీ మంత్రి. మాజీ ఎమ్మెల్సీ శమంతకమణి. బలపనూరు అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలందరి కోరికలు తీర్చే మహిమాన్వితుడు మసూద్ గాజీ స్వామి వారని. హిందూ ముస్లిం మతసామరస్యానికి ఈ ఉరుసు ప్రతీక అని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మసూద్ గాజి స్వామి వారిని కోరినట్లు ఆమె తెలిపారు.



పూజా కార్యక్రమంలో మాజీ మంత్రి శమంతకమణి

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

ఆత్మకూరు జనవరి 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తెదేపా కార్యాలయంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక నాయకుడు నంద మూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం తెదేపా కార్యాలయం లో విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల రాష్ట్ర కార్పోరేషన్ చైర్మెన్ గడిపూటి నారాయణ స్వామి, పార్టీ కార్యకర్తల ఆధ్వర్యం లో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల పురస్కారించుకొని ఎన్టీఆర్ చిత్రపట్టానికి పూలమాలలు వేసి దివంగత రామారావుకు నివాళులర్పిం చారు.అనంతరం పలువురు తెదేపా నాయకులు నాయకులు మాట్లాడుతూ దివంగత నేత రామారావు పార్టీ స్థాపించినప్పుడు నుంచి బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎక్కువగా ప్రధాన్యత ఇచ్చేవారని పేర్కొన్నారు.సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పథకాలు రెండు రూపాయల కిలో బియ్యం పథకంను అందించిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందన్నారు.దేశంలో తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని కాపాడిన మహాభావుడని,ప్రజల కోసం నిరంతరం శ్రమించి ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తీసుకొచ్చాడని అతని సేవలను కొనియాడారు.తెదేపా నాయకులు,కార్యకర్తలు అతని అడుగుజాడల్లో మనమందరం పయనించాలని,వారి ఆశయాలను కొనసాగి ద్దామన్నారు.కార్యక్రమం అనంతరం రాష్ట్ర కార్పోరేషన్ల డైరెక్టర్లుగా ఎన్నికైన గుడుపూటి నారాయణస్వామి,వెంకట నారాయణలను తెదేపా నాయకుడు సుబ్బర హరికృష్ణ,తెదేపా నాయకులు పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు,పండ్లును పంపిణీ చేశారు.గ్రామంలో అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర భారీ పరిశ్ర మల డైరెక్టర్ వెంకట నారాయణ,నియోజక వర్గ వాల్మీకి సాధికారల అధ్యక్షుడు కందుల ఓబుళపతి,మండల యూత్ లీడర్ సుబ్బర హరికృష్ణ, మండల తెదేపా నాయకులు అక్కులన్న,ఆద్దెప్ప,పూల ఓబుళపతి, ఆనంద్,సూరి,మల్లన్న,సుధాకర్,మనోరంజన్,మాజీ జడ్పీటీసీ కుళ్లాయప్ప, హనుమప్ప చౌదరి,లక్ష్మీదేవమ్మ,ఏకాంత రామకృష్ణ,హనుమంతు, కన్వీనర్ ,కొత్తపల్లి కొండా,తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ నారాయణస్వామి,మండల తెదేపా నాయకులు

# ఘనంగా నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలు

యాడికి, జనవరి 18 ప్రభాతవార్త

యాడికి మండల కేంద్రంలో ఆదివారం దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ మాట్లాడుతూ ఆ మహనీయుడు సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడు, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయన మనందరికీ ప్రాతఃస్మరణీయుడని, కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, బిసి సెల్ అధ్యక్షుడు తిరంపురం నీలకంఠ, మాజీ ఎంపిపి వేలూరి రంగయ్య, సీనియర్ నాయకులు గొర్తి రుద్రమనాయుడు, మాదాల అనిల్‌కుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పరిమి శ్రీహరి, పరిమి చరణ్, మధురాజు, బొట్టు శేఖర్, నెట్టికంటయ్య, రాజశేఖర్, చిట్టి బాబు, దాసరి రామచంద్ర, సుభహాన్, విశ్వనాథ్, సెల్ పాయింట్ చాంద్‌బాషా, కోటవీధి షెక్ష, రహంతుల్లా, ఫైబర్ చందు, ఫిరోజ్‌బాషా, హాజీపీరా, మహమ్మద్‌రఫీ, తెల్లాకుల కేశవ, నంద్యాల రంగస్వామి, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ,జె.సి. అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న టిడిపి నేతలు

# శ్రీచక్రభీమలింగేశ్వరునికి పంచామృతాభిషేకాలు

పెద్దపప్పూరు, జనవరి 18 ప్రభాతవార్త

మౌని అమావాస్యను పురస్కరించుకుని మండలంలోని చిన్నపప్పూరు గ్రామ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి ఆదివారం ఉదయం అర్చకులు బాలసుబ్రమణ్యాశర్మ పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పూలమా లలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీఅశ్వత్థనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు అశ్వత్థానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సుబ్రమణ్యం, సిబ్బంది గుర్రప్ప, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.



శ్రీచక్రభీమలి ంగేశ్వరున్ని అలంకరించి న దృశ్యం

# శివాలయంలో ప్రత్యేకపూజలు

తాడిపత్రిటౌన్, జనవరి 18 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గ రామలిం గేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. మౌని అమావాస్యను పురస్కరించుకుని ఉదయం ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకు మార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, సిబ్బంది విజయ్, తదితరులు పాల్గొన్నారు.



శ్రీబుగ్గరామ లింగేశ్వరస్వా మిని అలంకరించి న దృశ్యం

# ఏటిఎం ధ్వంసం చేసి నగదు చోరీ యత్నం

తాడిపత్రిఅర్బన్, జనవరి 18 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని కడప రోడ్డులో వున్న ఎస్‌బిఐ ఏటిఎంను శనివారం అర్ధరాత్రి పెద్దబండరాయితో పగులకొట్టి అందులో వున్న డబ్బును చోరీ చేయడానికి దాదాపు 20 సంవత్సరాల యువకుడు యత్నించాడు. ఏటిఎం ధ్వంసం చేయడానికి ఇటుకరాయిని మిషన్‌పై వేసి పగులగొట్టడానికి ప్రయత్నించగా ముంబాయిలోని సెక్యూరిటీ ఆఫీస్ నుండి పోలీసులకు సమాచారం వచ్చింది. అప్రమత్తమైన తాడిపత్రి రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి ఏఎస్ఐ అనీఫ్‌బాష, సిబ్బంది ఆచారి, సుధాకర్‌లతో కలిసి ఏటిఎం సెంటర్ వద్దకు వెళ్లగా నిందితుడు పోలీసులను చూసి పరారయ్యేందుకు ప్రయత్నిం చా డు. పోలీసులు నింది తున్ని వెం బడించి అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నారు.



చోరీ యత్నం జరిగిన ఏటిఎం

**CHANGE OF NAME**

I, GHOUSE BASHA (Old Name), Resident of D.No: 6/633-2, Near Sunkulamma Temple, Benchi Kottala, Guntakal, Pin-515801, Ananthapuram Dist. A.P. I have changed my name from Ghouse Basha (Old Name) to **ADONI GHOUSE BASHA** (New Name). Hence forth my name being called as **ADONI GHOUSE BASHA** This is for all future purposes.

04ATP18_04ATP18.qxd 18-01-2026 PM 11:27 Page 1



# మహానీయునికి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

బుక్కరాయసముద్రం జనవరి 18 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు 30 వ వర్ధంతి సందర్భంగ బుక్కరాయసముద్రం మండలం నీలారెడ్డిపల్లి గ్రామంలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి ఆయన 30వ వర్ధంతి సందర్భంగ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తోపాటు నియోజకవర్గంలోని 6 మండలాల నుండి పెద్దఎత్తున టిడిపి కార్యకర్తలు ,నాయకులు,అభిమానులు,ప్రజలు కలసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు.ఈ సందర్భంగ ఎమ్మెల్యే మాట్లడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని పెంపొందించి తెలుగు ఖ్యాతిని నలుదిశలా వ్యాప్తి చేశారు.దేశరాజకీయాల్లో తెలుగు వాళ్ళ తీసిపోరని ఢీల్లీ గద్దెమీద తెలుగుబిడ్డను కూర్చోపెటేందుకు రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇచ్చారు.పేదలకు కిలో 2 రూపాయలకే బియ్యం పథకం ప్రవేశపెట్టి ప్రతి పేదవారి ఆకలి తీర్చిన పేదదల దైవం అన్న ఎన్టీఆర్ పేదవారికోసం దేశంలోనే ప్రథముగా పక్కా ఇళ్ళు కట్టించిన ఘనత ఆయనదే అన్నారు.వృద్ధాప్యంలో ఉన్నవారికి ఆసరాగా,భర్తను కోల్పోయిన మహిళలకు అండగా దివ్యాంగులకు చేయూతగా పెన్షన్ల ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి ఎన్టీఆర్ బడికి వెళ్లే ఏ బిడ్డా ఆకలితో ఉండకూడదని మధ్యాహ్న భోజన పథకం అమలుచేశారు. గురుకుల పాఠశాలను ప్రారంబించి పేద విద్యార్థులకు విద్యను అందించిన పేదల పెన్నిది అన్న ఎన్టీఆర్ అధికారులంలో బీసీలకు అనాడే 20% రిజర్వేషన్లు కల్పించి బలహీనవర్గాలకు అధికారాన్ని చేరు వచేసిన ఘనత ఎన్టీఆర్‌దే,దళితులకు రాజకీయ రిజర్వేషన్లు యస్‌సి లకు 14%నుండి 15% ఎస్టీల కు 4%నుండి 6% వరకు పెంచారు.మైనార్టీలకు రాజకీయంగా స్థానిక సంస్థలలో కో–ఆప్షన్ పదవులు కల్పించి మైనార్టీలకు రాజకీయ అవకాశాలు కల్పిం చారు.మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించిన అన్నా అనే పదానికి నిర్వచనం చెప్పిన మహానుభావుడు.రైతా ంగం తమ భూముల వివరాల కోసం రెవెన్యూ అధికా రుల పై ఆధారపడకుండా పట్టాదా రుల పాస్ పుస్తకాలు ఇచ్చి యాజమాన్య హక్కుని కల్పించా రు.ఈ కార్యక్రమంలో వారితోపా టు ఎంపీపీ దాసరి సునీత, పర్వతనేనిశ్రీధరు బాబు,పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షులు బండి ఆదినారాయణ, ఓబులపతి, పొడరాళ్ళ రవీంద్ర,జొన్న రామయ్య, రమేష్, నరేంద్ర యాదవ్,గంగాధర్, తోపాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళుర్పిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# తెలుగువారి కీర్తి పతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా నిలిపిన మహనీయుడు ఎన్టీఆర్

## హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి.

పెనుకొండ జనవరి 19 ( ప్రభాతవార్త)

తెలుగు వారికి కీర్తి పతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా నిలిపిన మహనీయుడు విశ్వవిఖ్యాత నందమూరి తారక రామారావు అని హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి తెలిపారు. ఆదివారం పెనుకొండ పట్టణంలోని హిందూపురం పార్లమెంట్ కార్యాలయం నందు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ చిత్రపటానికి ఎంపీ బి.కే పార్థసారథి టిడిపి శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎం పీ బి.కే పార్థసారథి మాట్లాడు నందమూరి తారక రామారావు మరణించిన ఆయన ఆశయాలు చంద్రబాబునాయుడు రూపంలో జీవించి ఉన్నాయని ఎన్టీఆర్ ఆశయ సాధనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిమగ్నమై ఉన్నారని,నాడు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పెన్షన్ ను అత్యధికంగా పెంచడంతోపాటు,పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ,మరోవైపు అభివృద్ధిపై దృష్టి సారించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఎంపీ బీ.కే పార్థసా రథి తెలిపారు.బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత కూడు,గూడు, గుడ్డ అనే నినాదంతో పేదలకు పక్కాగృ హాలు, రెండు రూపాయలకే కిలో బియ్యం, చీర, దోవతి కార్యక్రమాలను తీసుకొచ్చిన ఘనత నటసార్వ భౌమ నందమూరి తారక రామారావుదని తెలిపారు. కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ రోద్దం నరసింహులు,దేవా నరసింహప్ప,మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు, పెనుకొండ పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు రవిశంకర్ , టిడిపి నాయకులు గోనిపేట వెంకటేశులు, మునిమడుగు రమేష్ నాయుడు, కురుబవాం డ్లపల్లి వరప్రసాద్, జావిద్ ,గాయత్రి,కార్యకర్తలు మహిళ లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ బి.కే పార్థసారథి

# మెగా రక్తదాన శిబిరానికి ఊహించని స్పందన మూఢ నమ్మకాన్ని జయించిన కాలవ నమ్మకం - 1132 మంది రక్తదానం చేసిన యువత

రాయదుర్గం జనవరి 18 ప్రభాతవార్త

లెజెండ్రీ హీరో ఎన్టీ రామారావు వర్ధంతి సందర్భంగా ఆదివారం రాయదుర్గం పట్టణం స్థానిక సీతారామాంజనేయ కళ్యాణమండటం లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ఊహించని విధంగా యువత నుండి స్పందన లభించింది ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒక గంట వరకు నిర్వహించిన రక్తదాన శిబిరంలో 1132 మంది యువత పాల్గొని తన రక్తాన్ని దానం చేశారు యువత నుండి ఎంత స్పందన వస్తుందని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఊహించలేదని అయినా ఆయన నమ్మకం సంకల్పం ముందు లక్ష్యం తలవంచింది. ప్రజలకు ఆయనపై ఉన్న నమ్మకం ముందు మూఢ నమ్మకం ఓడిపోయింది. రాయదు ర్గంలో రికార్డు సృష్టించాలన్నా, దాన్ని తిరగరాయాలన్నా అది ఆయ నకే సాధ్యపడింది. ఆయనే ప్రజల మనిషి రాయదుర్గం శాసన సభ్యుడు కాల వ శ్రీనివాసులు. మెగా రక్తదాన శిబిరంలో 1132మంది రక్తదా నం చేసి గత రికార్డులను బద్దలు కొట్టారు. మొదట్లో అమావాస్య అదీ ఆదివారం ఇలాంటి కార్యక్రమాలకు ఎవరూ రారని అనుచరులు, నాయకులు కాలవ శ్రీనివాసులును నిరుత్సాహపరిచారు. మరో రోజు పెడితే బాగుం టుం దని సలహాలిచ్చారు. అయితే మహనీయుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ప్రతి ఏటా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, ఈసారి అనుకోకుండా ఆదివారం అమావాస్య వచ్చిం దని, మంచి పనికి ముహూ ర్తమేముంటుం దని అందరికీ నచ్చజెప్పి ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలవ సంకల్పాన్ని బలపరుస్తూ స్వచ్ఛం దంగా తరలివచ్చిన రక్తదాతలు ఆది వారం అమావాస్య అన్న మూఢ నమ్మకాన్ని పటా పంచలు చేశా రు. ఇళ్ళ నుండి జనాలు బయ టకు రావటం కష్ట మన్న ఉద్దేశంతో కొందరు సేవా కార్యక్ర మాలను రద్దు చేసుకుంటే, అసాధ్యమను కున్న లక్ష్యాన్ని సుసాధ్యం చేస్తూ ఆయన రికార్డును ఆయనే తిరగరాశారు. నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా గత ఏడాది రాయదుర్గంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివా సులు నిర్వహించిన రక్తదాన శిబిరంలో 730 మంది దాతలు రక్తదానం చేశారు. రాయదుర్గం చరిత్రలో అప్పట్లో ఇదే రికార్డు. తాజాగా ఎన్టీఆర్ వర్ధం తి సందర్భంగా ఆదివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం ఆ రికార్డును తిరగరాసింది. వెయ్యి మందిచే రక్తదానం చేయించాలని లక్ష్యం పెట్టుకోగా అనూహ్యంగా 1132 మంది దాతలు తరలివచ్చి కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేశారు.



రక్తదాన శిబిరం దృశ్యాలు

# మకాశి ఆధ్వర్యంలో తరులుతున్న తెలుగు తమ్ముళ్లు

డి.హిరెహాళ్ జనవరి 18 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంకు మాజీ మండల కన్వీనర్ మకాశి వెంకటే శుల ఆధ్వర్యంలో ఆదివారం తెలుగు తమ్ముళ్లు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. తెలుగుదేశం వ్యవస్థాపకులు, స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా రాయదుర్గం పట్టణంలోని సీతారామాంజనేయ కళ్యాణమండపంలో ఎమ్మెల్యే నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంకు తన అనుయాయులతో తరలివెళ్లి రక్తం దానం చేశారు. డి. హిరెహాళ్ మండల కేంద్రం నుంచి నియోజకవర్గ కేంద్రం రాయదుర్గంలోని మెగా రక్తదాన శిబిరంకు అధిక సంఖ్యలో తరలి వెళ్లి రక్తం దానం చేశారు. రక్తదానం అనంతరం మకాశి వెంకటేశులు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవంతో పాటు ఆంధ్ర రాష్ట్ర ప్రగతి, స్తుతి గతలతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నిర్దేశాన్ని నిర్ణయించిన మహానీయుడు ఎన్టీఆర్ అని ఆయన పేర్కొన్నారు. బీసీ సామాజిక వర్గాలతో పాటు ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాలకు ఆయన అండగా నిలిచారని మకాశి వెంకటేష్ పేర్కొన్నారు. ఆ మహానీయుడు నందమూరి తారక రామారావు మరణించి 30 ఏళ్లు దాటు తున్న నేటికీ బీసీ వర్గాల్లో ఆ మహనీయుడి అభిమానం, అనుబంధం, ఆప్యాయతలకు నేటికీ ఎలాంటి కొదవలేదని మకాశి వెంకటేష్ తెలిపారు. ఆనాడు ఆ మహనీయుడు అన్న నందమూరి తారక రామారావు బడుగు, బలహీన వర్గాలకు నాడు డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఎన్టీఆర్ అమలుపరిచిన నాయకుడని ఆయన కొనియాడారు. ఈ మెగా రక్తదాన శిబిరంకు మండల పరిధిలోని మండల కేంద్రంతోపాటు 16 పంచాయతీల నుండి అధిక సంఖ్యలో రక్తదాన శిబిరంకు తరలివచ్చి రక్తం దానం చేశారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు బోయ నాగయ్య, వడ్డే మీసేవ మారన్న, మాకాసి సిద్ధప్ప, దేవ, మాకాశి బసవరాజు, మోహన్ యాదవ్, రామకృష్ణ, వడ్డే భాస్కర్, కనిగిరి వన్నూరుస్వామి, రుద్రముని, ఆగసర మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసిని వాళ్లు అర్పిస్తున్న మకాశి బృందం



మకాశి ఆధ్వర్యంలో కదలు తున్న తెలుగు తమ్ముళ్లు



ఎమ్మెల్యే కాలవ సమక్షంలో రక్తం దానం చేస్తున్న మకాశి వెంకటేశులు

# పేదల ప్రాణరక్షణకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోంది మంత్రి సవిత 28మంది లబ్ధిదారులకు దాదాపు రూ.23 లక్షలు చెక్కులను అందచేసిన మంత్రి

పెనుకొండ జనవరి 19 (ప్రభాతవార్త)

పేదల ప్రాణ రక్షణకు సీఎంఆర్ఎఫ్ రక్షణగా నిలుస్తుందని బీసీసంక్షేమశాఖ మంత్రి సవిత తెలిపారు.ఆదివారం పెనుకొండ పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయం నందు పెనుకొండ నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన పేద,నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు మంత్రి సవిత పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదల జీవితాలకు సంజీవనిగా మారిందని,తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ఈనిధి ప్రాణరక్షణగా నిలుస్తోందని అన్నారు. పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి అత్యధికప్రాధాన్యం ఇస్తూ,ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు సంబంధించిన టిడిపి నాయకులు, రాష్ట్ర ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు కేశవయ్య, డివి ఆంజనేయులు,టిడిపి నాయకులు మాధవ నాయుడు ,చంద్రమోళి, భానుకీర్తి, పెను కొండ అర్బన్ కన్వీనర్ శ్రీరా ములు, త్రివేంద్ర, రోద్దం మాజీ సర్పంచ్ అశ్వత్ నారాయణ, రోద్దం మురళి, కురుబ వాండ్ల పల్లి మాజీ సర్పంచ్ సోమశే ఖర్, గట్టురు సూర్యనారా యణ, గుటూరు మల్లికార్జున, సింగల్ విండో చైర్ పర్సన్‌లు రోద్దం రాంజ నేయులు, చంద్ర గిరి పోతిరె డ్డి,మాజీ మండల కన్వీనర్ సిద్దయ్య, రద్దం మాజీ జెడ్పిటిసి చిన్నప్పయ్య, కురుబ వాండ్లప ల్లి జయప్ప తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న మంత్రి సవిత

# పరిటాల రవిని రాజకీయాల్లోకి తీసుకొచ్చింది ఎన్టీఆరే

## ఆ మహానీయున్ని మాతోపాటు, తెలుగు ప్రజలు ఎప్పటికీ మరువలేరు - ముక్తాపురంలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పరిటాల సునీత నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఎన్టీఆర్ వర్ధంతి - ఈనెల 25న పేరూరు ప్రాజెక్టు పనులు పునః ప్రారంభిస్తామన్న సునీత

కనగానపల్లి, జనవరి 18 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాను కాపాడేందుకు ఆ రోజుల్లో పరిటాల రవిని రాజకీయాల్లోకి తీసుకొచ్చింది.. టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత గుర్తుచేసుకున్నారు. ఆదివారం రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. అన్ని మండల కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల వద్ద వర్ధంతిని నిర్వహించారు. కనగానపల్లి మండలం ముక్తాపురం బీసీ కాలనీలో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బట్టా రాము, భాస్కర్ నాయుడు, నాగభూషణం, రేషన్ డీలర్ నారాయణ స్వామి సహకారంతో వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఆరోజు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దురాఘతాలకు వ్యతిరేకంగా, పేద ప్రజల కోసం ఎన్టీఆర్ పార్టీని స్థాపించారన్నారు. సినీ ప్రపంచంలో రారాజుగా ఉన్న ఆయన.. రాజకీ యాల్లో కూడా అదే వెలుగు వెలిగారన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు వంటి అనేక సంక్షేమ పథకా లను తీసుకొచ్చారన్నారు. ఆరోజు అనంతపురం జిల్లాలో దారుణమైన పరిస్థి తులు ఉండేవని.. ఇక్కడ ప్రజలను కాపాడేందుకు ఒక మారుమూల గ్రామాని కి చెందిన పరిటాల రవిని రాజకీయాలలోకి తీసుకొచ్చారన్నారు. ఆ రోజు మేము ఆందోళన చెందినా.. తండ్రిగా నేనున్నానని ఎన్టీఆర్ పరిటాల రవిని ప్రోత్సహించారన్నారు. మంత్రి పదవి కూడా ఇచ్చారని గుర్తు చేశారు. ఆయన మరణ ం రాష్ట్ర ప్రజలతో పాటు మాకు కూడా తీరని లోటు అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకెళుతున్నారన్నారు. ఒకప్పుడు 75 రూపాయలు ఉన్న పింఛన్ ను 4వేల వరకు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబా బుకి దక్కుతుందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఆరోజు ఎన్టీఆర్ రాజకీయ ప్రాధాన్యం కల్పిస్తే రని.. అదే ఒరవడిని ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా కొనసాగిస్తున్నారన్నారు. రాప్తాదు నియోజకవర్గం లో ముఖ్యమంత్రి చంద్రబా బు సహకారంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రజలలోకి తీసుకెళ్లాలని సూచించారు. ఇక్కడ కొం దరు ఇళ్ల స్థలాలు కావాలని అడిగారని వాటిని కచ్చితంగా అందిస్తామని స్పష్ట ం చేశారు. తాను మొట్టమొదటిగా ఎన్నికల ప్రచారానికి వచ్చింది ఈ గ్రామా నికేనని ఈ ప్రాంత ప్రజలకు రుణపడి ఉన్నానని చెప్పారు. ఆ రోజు ఇక్కడ ఒక అందమైన కాల నీ నిర్మించామని గుర్తు చేసుకున్నారు. ఈ ప్రాంతానికి పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించాలని పరిటాల రవి కలలు కన్నారని.. ఆ ఆశయం నెరవేరే రోజు దగ్గరప డిందన్నారు. 2018లో పేరూరు ప్రాజెక్టుకు భూమి పూజ చేసి భూసేకరణ చేశామన్నారు. కానీ ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా వ్యవహరించిందన్నారు. మళ్లీ కూటమి ప్రభు త్వం వచ్చాక ఈ నెల 25వ తేదీన మళ్లీ ఈ పనులను పునఃప్రారంభి ంచబో తున్నట్లు చెప్పారు. మొదటగా నెలలోపు 8కోట్ల రూపాయలు అందజే స్తామన్నారు. మరో నెలలో మరో 8కోట్లు వస్తాయని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులంతా కష్టపడి పార్టీకి తిరుగులేని విజయాన్ని అందించాలని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు...



ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఎల్ఏ పరిటాల సునీత తదితరులు

# ప్రపంచానికి తెలుగు జాతి ఔన్నత్యాన్ని చాటిచెప్పిన మహానేత నందమూరి తారక రామారావు

## పార్టీ పెట్టి 9 మాసాలకి అధికారంలోకి వచ్చిన ప్రజానేత ఎన్టీఆర్ - పేదవాడి ఆకలి తీర్చేందుకు విప్లవాత్మకంగా కిలో రెండు రూపాయల బియ్యం పథకం నేటికీ అజరామరం - ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు - ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేద్దాం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఆమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం జనవరి 18 ప్రభాతవార్త

తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచ దేశాలలో చాటి చెప్పిన మహోన్నత వ్యక్తిత్వం ఉన్న ఎన్టీఆర్ తెలుగు జాతికే గర్వకారణమని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. ఆదివా రం తన స్వగృహంలో ఎన్టి రామారావు చిత్రపటానికి పూజలు నిర్వహించి ఇవాళలు అర్పించారు. స్థానిక ప్రజా వేదుకలు సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున మండల కన్వీనర్లు వెంకటేశు స్వామి శివన్న ధనుంజయ శ్రీరాములు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండాలు ఆవిష్కరి ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు నిర్వహించారు.

అనంతరం టిడిపి కార్యా లయం ఎన్టీఆర్ భరోసా ఎన్టీఆర్ పూలమాలలు వేసి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి, మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి, మాజీ మున్సిపల్ చైర్మన్ బిక్కి రామలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల ర్పిం చారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సామాన్యులను సైతం రాజకీ య అక్షరాలు నేర్పి సమాజంలో అందరూ సమానమేనన్న ఒరవడికి శ్రీకారం చుట్టి తన వాక్పటిమతో అప్పటి రాజకీయ పాలనను అంతం చేసి, ప్రతి పేదవాడి కడుపునిండా ఆకలి తీర్చేందుకు విప్లవత్మకంగా కిలో రెండు రూపా యలకే బియ్యం పథకం అందించారన్నారు, సమాజమే దేవాల యమని, పేదవాడి చమటలోనుంచి టిడిపి ఆవిర్భవించిందని బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేశారన్నారు. మాండలిక వ్యవస్థకు రూపకల్పన చేసి ప్రజల వద్దకు పాలన అందించిన మహానేతని కొనియాడారు. యునైటెడ్ ఫ్రంట్ స్థాపించి దేశ రాజకీయాలలో చక్రం తిప్పిన జాతీయ నాయకుడని ప్రశంసించారు. ఎన్టీఆర్ స్ఫూర్తిని కొన సాగించేందుకు ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకుడు కార్యకర్త పనిచే యాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు , మహిళ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు



టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వద్ద ఎన్టీఆర్కు పూలమాలలు వేసి నినాదాలు చేస్తున్న నేతలు

# పెనుకొండ నియోజకవర్గ అభివృద్ధిపై టిడిపి నాయకులతో మంత్రి సవిత సమీక్ష

పెనుకొండ జనవరి 19 (ప్రభాతవార్త)

పెనుకొండ నియోజకవర్గం అభివృద్ధిపై నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన టిడిపి ముఖ్య నాయకులతో మంత్రి సవిత ఆదివారం క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఇప్పటివరకు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరిపి,భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులపై నాయకులతో విస్తృతంగా చర్చించారు.18 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మంత్రి సవిత నాయకులకు సూచించారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న బురద రాజకీయాలపై ప్రజలకు వాస్తవాలతో సమాధానం చెప్పాల ని,ప్రభుత్వ పనితీరును స్పష్టంగా వివరించాలని నాయకులకు దిశాని ర్దేశం చేశారు. గ్రామస్థా యిలో ఉన్న సమస్యలను అక్కడిక క్కడే గుర్తించి పరిష్కరించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందు బాటు లో ఉండి వారి సమస్యలపై స్పందించాలని సూచించారు. ప్రజలతో సన్ని హితంగా ఉండి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవే యాలని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణ, యాదవ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కేశవయ్య, వాల్మీకి కార్పొరే షన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, భానుకీర్తి,పరిగి మాజీ జెడ్పిటిసి బీచ్ గానిపల్లి సర్పంచ్ బాలాజీ, మాజీ జెడ్పిటిసి చిన్నప్పయ్య, గట్టురూ సూర్యనారాయణ,పెను కొండ నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు ,పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గం అభివృద్ధిపై మంత్రి సమీక్ష

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

## నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ ఇన్చార్జి కలెక్టర్ శివ నారాయణ శర్మ

అనంతపురం కలెక్టరేట్ జనవరి18 ప్రభాతవార్త

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ శివ నారాయణ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు.

అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. నేడు అనగా సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహి ంచడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటా రని తెలిపారు. ప్రజా సమస్య ల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురా వాలని సూచించారు. సమస్య పరిష్కా రమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్‌ను వాట్స్అప్‌లో పంపిస్తున్నా మని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిసు్తన్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాల న్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవా లని కోరారు.



జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ నారాయణ శర్మ

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి - మాజీ మంత్రి పల్లె

నల్లమాడ జనవరి 18 ప్రభాతవార్త,

క్రీడలు మనిషికి మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నల్ల మాడలో నిర్వహించిన పల్లె సింధూర రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నల్లమాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నల్లమాడ, కొండకమర్ల జట్ల మధ్య జరిగిన హోరాహోరీ ఫైనల్ మ్యాచులో కొండకమర్ల జట్టు విజయం సాధించింది. ఈ టోర్నీలో మొత్తం 36 జట్లు పాల్గొనాలని నిర్వాహకులు కోట్ల మంజునాథ్ రెడ్డి తెలిపారు. ఫైనల్ లో గెలుపొందిన విజేతలకు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి చేతులమీదుగా ట్రోఫీతో పాటు విన్నర్ కు రూ. 20, 116లు, రన్నర్ జట్టుకు రూ.10, 116లు అందజేశారు. ఈ టోర్నమెంటులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు నగదుతో పాటు మెడల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మనిషికి మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి ఓటమి విజయానికి తొలిమెట్టని, చదువు తోపాటు క్రీడల్లోనూ రాణించా లని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాసులు శ్రీనివాసులు, కన్వీనర్ శంకర, బుట్టి నాగభూషణం నాయుడు, సింగల్ విండో అధ్యక్షులు గడ్డం రమణారెడ్డి, పాపారాయుడు, లాయర్ వీరనారాయణ, అరవిందు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మనీ, ఎస్సై సతీష్ తదితరులు పాల్గొ న్నారు.



క్రికెట్ ట్రోఫీని అందజేస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

# అనంత జిల్లా కు పొంచి ఉన్న జల గండం

అనంతపురం రూరల్, జనవరి 18 ప్రభాతవార్త :

జిల్లాకు జల గండం ముప్పు పొంచి ఉంది. అననుకూల వర్షాల నడుమ ఈసారి సాధారణ వర్షపాతం నమో దు కాని పరిస్థితి. ఈ ఏడాది (జూన్ మే వరకు) ఇప్పటి వరకు 460 మి.మీకు గాను 456 మి.మీ వర్షం కురిసింది. తాజాగా 93 ఫిజోమీటర్ల నుంచి సేకరించిన గణాంకాల ప్రకారం భూగ ర్భజలాల నీటిమట్టం 9.56 మీటర్లుగా నమో దైంది. ఇక నుంచి వర్షాలు కురిసే పరిస్థితి లేనందున ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మే నెలల్లో నీటిమట్టం మరింత తగ్గనుందని అంచనా వేస్తున్నారు.డేంజర్ జోన్లోని మండలాలుభూగర్భజలశాఖ తాజా నివేదిక పరిశీలిస్తే... 13 మండలాల్లో నీటి మట్టం క్రమంగా తగ్గుతోంది. అందులో రాయదుర్గం, అనంతపురం రూరల్, గుమ్మఘట్ట, బెళుగుప్ప, కణేకల్లు, బ్రహ్మసముద్రం, కంబదూరు, తాడిపత్రి, కూడేరు, పామిడి, డి.హిరేహాల్, కళ్యాణదుర్గం కుందుర్పి మండలాలు ఉన్నాయి. ఇక పుట్లూరు, యాడికి, శెట్టూరు మండలాల్లో ఇప్పటికే ప్రమాదకరస్థాయికి చేరుకున్నట్లు తెలుస్తోంది. ఈ మండలాలన్నీ క్రమంగా నీటి మట్టం తగ్గుతూ వస్తుండటంతో ఖిడేంజర్ జోన్‌ఖి కింద గుర్తించారు.సురక్షిత మండలాలు ఇవే..జిల్లాలోని పెద్దపప్పూరు, గార్లదిన్నె. ఉరవకొండ మండలాలు పూర్తిగా సేఫ్ జోన్లో నిలిచాయి. బొమ్మనహాళ్, రాప్తాడు, గుంతకల్లు, విడపనకల్లు, ఆత్మకూరు, యల్లనూరు, పెద్దవడుగూరు, అనంతపురం అర్బన్, వజ్రకరూరు, నార్పల, బుక్కరాయ సముద్రం, గుత్తి, శింగనమల మండలాల్లో కూడా భూగర్భజలాల పరిస్థితి మెరుగ్గానే ఉన్నట్లు నివేదిక వెల్లడిస్తోంది.



బోరు నుంచి వస్తున్న నీరు